# లిక్కర్ లెక్కలు...

## కొడుకు కోసం జూపల్లి...

హైదరాబాద్, అక్టోబరు 24, తెలంగాణ ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని హామీ ఇచ్చి.. ప్రజా పాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఆ దిశగా అడుగులు వేస్తున్నట్టు కనిపించడం లేదు. పైగా రోజుకొక వివాదంతో కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో చులకన అవుతోంది. ఇటీవల మినిస్టర్లు సురేఖ, శ్రీనివాస్ రెడ్డి మధ్య వివాదం ఏర్పడిన విషయం తెలిసిందే. ఇది సద్దుమణిగిన తర్వాత తెరపైకి మరో వివాదం వచ్చింది. ఈసారి ఏకంగా ఒక ఐఏఎస్ అధికారి వాలంటరీ రిజైన్ కు సంబంధించింది. ఆ అధికారి ఏదో కావాలని వీఆర్ఎస్ తీసుకోలేదు. దాని వెనుక చాలా కారణాలు ఉన్నాయి. ఇప్పుడు ఆ కారణాలే తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నాయి. లిక్కర్ హోలోగ్రామ్ టెండర్ విషయంలో తెలంగాణలో కలకలం రేగింది. ఎక్సైజ్ శాఖలో కీలక అధికారిగా పనిచేస్తున్న ఐఏఎస్ సయ్యద్ రిజ్వీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చీఫ్ సెక్రటరీకి లేఖ రాశారు. తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాయడం కలకలం రేపుతోంది. డిపార్ట్‌మెంట్‌లోని ఉన్నతాధికారులు తన మాటను ఖాతరు చేయడం లేదని, ఆదేశాలను పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ లేఖలో ఆరోపించారాయన. వాణిజ్య పన్నులు, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న సీనియర్ ఐఏఎస్ సయ్యద్ అలీ ముర్తజా రిజ్వి టార్గెట్‌గా తీవ్ర ఆరోపణలు చేశారు మంత్రి జూపల్లి. ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి, ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ ఇద్దరూ తన ఆదేశాల్ని పట్టించుకోకుండా? విధులకు ఆటంకాలు సృష్టిస్తున్నారన్నది మంత్రి బాధ. అయితే? లేఖ తర్వాత ఈ ఎపిసోడ్ కొత్త మలుపు తిరిగింది. మంత్రి తనమీద సీఎస్‌కు ఫిర్యాదు చేయడాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వి?.స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ వీఆర్ఎస్‌కు అనుమతిస్తూ? సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు కూడా. అంతలోనే ఇంకో ట్విస్ట్ ఇచ్చారు మంత్రి. వీఆర్ఎస్‌కు రిజ్వీ పెట్టుకున్న దరఖాస్తును ఆమోదించ వద్దంటూ? సీఎస్‌కు మరో లేఖ రాశారాయన. ఈ నెల 31 నుంచి రిజ్వీ పదవీ విరమణ అమల్లోకి వస్తుందని బుధవారమే ఉత్తర్వులు కూడా జారీ చేసేశారు చీఫ్ సెక్రెటరీ.క్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు రెండో లేఖ ఇటు రాజకీయ వర్గాలు, అటు బ్యూరోక్రాట్స్‌లో చర్చనీయాంశం అయింది. మంత్రి లేఖతో ఒక్కసారిగా ఎక్సైజ్ శాఖలో అంతర్గత విభేదాలు బయటపడ్డట్టయింది. రిజ్వీ వీఆర్ఎస్‌కు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి ఇవ్వొద్దంటూ? సీఎస్‌తో వదిలిపెట్టకుండా ఏకంగా సీఎం రేవంత్ రెడ్డికి కూడా మంత్రి జూపల్లి లేఖ రాయడం ఇంకా కాక పెంచుతోంది. తన విషయంలో రిజ్వీ అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా? అక్రమాలకు పాల్పడ్డారంటూ తాజా లేఖలో ఆరోపించారు జూపల్లి.విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని.. మంత్రిగా తన విధులకు కూడా ఆటంకం కలిగించారని పేర్కొన్నారు. మద్యం బాటిళ్లపై సెక్యూరిటీ కోసం వేసే హోలోగ్రామ్ స్టిక్కర్ల కాంట్రాక్టును 11 ఏళ్లుగా ఒకే కంపెనీకి ఇస్తున్నారని, మరింత భద్రతతో, లేబుల్స్ మార్చి టెండర్లు పిలవాలని చెప్పినా కనీసం పట్టించుకోలేదని, మళ్లీ పాత వారికే కాంట్రాక్టు కట్టబెట్టారని లేఖలో ప్రస్తావించారు జూపల్లి.ఇక చిట్టి సృజన్ కేసులో బకాయిలతో పాటు కాంపౌండింగ్ ఫీజు విషయంలో ఇచ్చిన సూచనలను రిజ్వీ పెడచెవిన పెట్టారని తెలిపారు. క్యాప్రికార్న్ బ్లెండర్స్ నుంచి 6 కోట్ల 15 లక్షల రూపాయల్ని డెమరేజ్ చార్జీల కింద చట్టవిరుద్ధంగా వసూలుకు సంబంధించిన ఫైల్స్ ఇవ్వడానికి కూడా నిరాకరించారంటూ ఫైర్ అయ్యారు మినిస్టర్. టీజీబీసీఎల్ ఎండీ అడిగినా వివరాలు ఇవ్వకపోవడం దారుణమని, ఏబీడీ లిమిటెడ్ కంపెనీ మద్యం ఉత్పత్తి, గరిష్ట అమ్మకం ధర విషయంలో చేసిన జాప్యంతో సర్కార్ ఖజానాకు భారీగా నష్టం వాటిల్లిందంటూ? సీఎం, సీఎస్‌కు రాసిన లేఖలో ఆరోపించారు జూపల్లి కృష్ణారావు. మరోవైపు లేబుల్స్, హోలోగ్రామ్ టెండర్ల విషయంలో ప్రభుత్వ నిబంధనల మేరకే నడుచుకున్నామని? ఉన్నతాధికారుల సూచనల ప్రకారం ఫైల్స్ మూవ్ చేశామంటున్నారు ఆఫీసర్స్. తెలంగాణ ప్రభుత్వానికి నష్టం వాటిల్లే పనులు చేయలేదని? విధుల పట్ల నిర్లక్ష్యం వహించ లేదని చెబుతున్నారు. మంత్రి ఆదేశాలపై సీఎంవో అధికారులకు ఎప్పుడో సమాచారం ఇచ్చామని వివరణ ఇస్తున్నారు. ఈ పరిణామ క్రమంలో రిజ్వీ వీఆర్ఎస్‌పై ప్రభుత్వం ఎలా ముందుకు వెళుతుందోనన్నది ఆసక్తిగా మారింది.అంతేకాదు వాలంటరీ రిటైర్మెంట్ కు దరఖాస్తు చేసిన రిజ్వీ వ్యవహారంలో లోతుగా దర్యాప్తు జరపాలని.. ఆయన దరఖాస్తును పక్కన పెట్టాలని కృష్ణారావు ఆ లేఖలో కోరారు. అంతేకాదు రిజ్వీ వ్యవహార శైలి వల్ల తెలంగాణ ప్రభుత్వ ఖజానాకు తీవ్రంగా నష్టం వాటిలిందని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం గురించి రకరకాల చర్చలు జరుగుతున్నాయి. రిజ్వీ కి ఇంకా మూడు సంవత్సరాల పదవి కాలం ఉంది. అయినప్పటికీ ఆయన వీఆర్ఎస్ తీసుకోవడం పట్ల రకరకాల చర్చలు జరుగుతున్నాయి.మద్యం మీద హోలోగ్రామ్ టెండర్ విషయంలో ప్రభుత్వంలోని ఓ కీలక నాయకుడు తన అల్లుడికి ఇవ్వాలని పట్టుబడుతున్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఓ మంత్రి కూడా తన కుమారుడికి ఈ టెండర్ ఇవ్వాలని సదరు అధికారి మీద ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం. అందువల్లే రిజ్వి తట్టుకోలేక వాలంటరీ రిటర్మెంట్ కు దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. రిజ్వీ వ్యవహార శైలి పట్ల ఇప్పటికే మంత్రి కృష్ణారావు ఆగ్రహం గా ఉన్నారు. చీఫ్ సెక్రటరీ కి లేఖ కూడా రాశారు.. ఈ పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రిజ్వీ భేటీ అయ్యారు. అంతేకాదు క్యాబినెట్ సమావేశానికి ప్రిన్సిపల్ సెక్రటరీ హోదాలో ఆయన హాజరయ్యారు. ఈ పరిణామాలన్నీ తెలంగాణ రాజకీయాలలో అత్యంత చర్చకు దారితీస్తున్నాయి. అయితే ఈ వ్యవహారం ఎక్కడికి దారితీస్తుంది? అనే ప్రశ్న కు త్వరలోనే సమాధానం లభించనుంది.

# కాటేస్తున్న కల్తీ కల్లు



నిజామాబాద్, అక్టోబరు 24,కల్తీ కల్లు కాటేస్తుంది. కల్తీ కల్లు కు ప్రాణాలు హరి మంటున్నాయి. కామారెడ్డి జిల్లాలో పలు సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇటీవల కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామంలో కల్తీ కల్లు కు బానిస గా మారి ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. కల్తీ కల్లు తాగుదామని వెళ్తే కాటికి పంపేశారు..కల్తీ కల్లు లో ఏమేం కలుపుతున్నారో తెలుసా..! కల్తీ కల్లు ప్రాణాలు తీస్తుందని తెలిసినా.. చాలా మంది దానికి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు. తక్కువ ధరకే దొరుకుతుండ టంతో కల్లు కాంపౌండ్లలోకి వెళ్లి ఆ కల్తీ కల్లు, రసాయనాలు కలిపిన కల్లు తాగి.. ఆరోగ్యాలు పాడు చేసుకుంటున్నారు. కల్తీ కల్లు తాగి ప్రాణాలు కోల్పోతున్నా పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు.సహజంగా చెట్ల నుంచి వచ్చే కల్లులో రసాయనాలు, నీళ్లు, ఇతర పదార్థాలు కలిపి భారీ మొత్తం లో తయారు చేసి కల్లు కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఇలాంటి కల్లు తాగడం వల్ల అవయవాలు పనిచేయకుండా పోయి ప్రాణాంతకంగా మారుతోంది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కల్లు తాగడం చాలా మందికి ఒక అలవాటుగా ఉంటుంది. కేవలం మత్తు కోసమే కాకుండా.. కల్లులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని చెబుతూ ఉంటారు.అందుకే ఊర్లలో కల్లు తాగడం అనేది పెద్ద సమస్యగా, వింతగా చూడరు. కానీ పట్టణ ప్రాంతాలకు వచ్చేసరికి స్వచ్ఛమైన కల్లు దొరకడం చాలా కష్టం. కల్లులో రసాయనాలు, ఇంకా వేరే వేరే పదార్థాలు కలిపి.. కల్తీ చేసి.. కల్లు కాంపౌండ్లలో విక్రయిస్తున్నారు. ఇదే ఇప్పుడు పట్టణ ప్రజల ప్రాణాలపైకి తీసుకువస్తోంది.కల్తీ కల్లు తాగి.. అస్వస్థతకు గురి కావడం, దానికి అలవాటై అనారోగ్యం పాలు కావడం, చివరికి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు కూడా చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కల్తీ కల్లు తాగి చనిపోయిన సంఘటనలు వెలుగుచూసిన ప్రతీసారి.. అధికారులు హడావుడి చేసినా.. పరిస్థితిలో మాత్రం మార్పు రావడం లేదు.కల్తీ కల్లులో కలిపే రసాయనాలు మనుషుల మరణానికి దారితీస్తాయి. లేదా దీర్ఘకాలికంగా శరీరంలోని అవయవాలను పూర్తిగా దెబ్బతీసి మృతికి కారణం అవుతున్నాయి. కల్తీ కల్లు తాగడం వల్ల మనుషులకు చాలా దుష్ప్రభావాలు ఉంటాయి. కొందరికి వెంటనే మరికొందరికి దీర్ఘకాలంలో ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కల్తీ కళ్ళు సేవించి 19 ఏళ్ల యువకుడు మృతి తాజాగా కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నియోజకవర్గ నాగిరెడ్డిపేట మండలంలో, జరుగుతున్న కల్తీ కళ్ళు విషయం వెలుగుచూసిన కల్తీ కల్లు ఘటన మరోసారి.. చర్చకు దారితీసింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట మండలం తాండూరు గ్రామానికి చెందిన ధ్యాకమొల్ల,కుమార్ అనే 19 సంవత్సరాలు యువకుడు కూలి పని చేసుకుంటూ కల్తీ కల్లు సేవించడం వల్లే మృతుడి చావుకి కారణమని పరిసర ప్రాంతంలోని ప్రజలు, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మద్యానికి బానిసై,కల్తీ కల్లు తాగి కుటుంబ సభ్యులను తరుచూ బాధపెట్టేవాడు.మృతిడికి,పెళ్లి కాలేదు.మృతుడికి అన్న నాగరాజు ,హైదారాబాద్ లో కూలి పనులు చేసుకుని జీవిస్తాడు.మృతుడి మరణం తో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నట్లు స్థానికులు తెలిపారు. కనీసం అధికారులు ఇకనైనా యువకులను మత్తుకు అలవాటు పడకుండా కల్తీ కల్లుకాటుకు మృత్యువాత పడకుండా ప్రజలు వేడుకుంటున్నారు.కల్తీ కల్లు విక్రయిస్తున్న దుకాణ యజమానులపై ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలను కాపాడవలసిన అధికారం అప్కారి శాఖకు ఉన్నదని, గ్రామాలలో చెట్లనుండి గీసిన కళ్ళు కరువై చెత్త కంపెనీల నుండి కెమికల్ ద్వారా రసాయనాలు తీసుకొచ్చి మత్తుకు యువతను బానిసను చేస్తూ కాసులు జమ చేసుకుంటూ ప్రజల ప్రాణాల ఉసురు పోసుకుంటున్న,కల్తీ కల్లు విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎక్సైజ్ అధికారులను కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఉపాధి కూలీల సేవలు



ఖమ్మం, అక్టోబరు 24, తెలంగాణ రాష్ట్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి చేపట్టే పనులను గుర్తించే ప్రక్రియ ముమ్మరమైంది. ఈ లక్ష్యంగా అక్టోబర్ 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలను నిర్వహిస్తున్నారు. ఈ పనుల గుర్తింపు ప్రక్రియను నవంబర్ 30వ తేదీలోపు పూర్తి చేయాలని అధికారులు ప్రణాళిక రూపొందించారు.వాస్తవానికి.. ఈ గ్రామసభలను ఈ నెల 2వ తేదీ నుంచే నిర్వహించాల్సి ఉన్నప్పటికీ.. ఆ సమయంలో స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమల్లో ఉండటం వల్ల సాధ్యం కాలేదు. తాజాగా.. అధికారులు సిద్ధం చేసిన ప్రణాళిక ప్రకారం గ్రామసభలు జరుగుతున్నాయి. గ్రామాలలో జాబ్‌కార్డులు కలిగిన కూలీల సంఖ్యకు అనుగుణంగా పనులను గుర్తిస్తారు.ఉపాధి పథకం కింద సాధారణంగా 250 రకాల పనులు నిర్వహించేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. ఖమ్మం, భద్రాద్రి జిల్లాల వంటి కొన్ని ప్రాంతాలలో 39 రకాల పనులు చేసేందుకే అనుమతి ఉందని అధికారులు తెలిపారు. ఈ గుర్తించిన పనులకు ప్రజాభిప్రాయంప్రకారం ఆమోదం తీసుకుంటారు. ఆ తరువాత.. ఈ ప్రతిపాదనలను మండల పరిషత్తుకు, ఆపై జిల్లా స్థాయి అధికారులకు పంపి తుది ఆమోదం పొందాల్సి ఉంటుంది.ఇప్పటికే గుర్తించిన పనులను 2026 మార్చి 31వ తేదీలోపు పూర్తి చేయాలి. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్తగా గుర్తించిన పనులను మొదలు పెట్టాల్సి ఉంటుంది. ఎక్కువ మంది కూలీలకు పనులు కల్పించేలా పక్కా ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఖమ్మం జిల్లా ఏపీడీ రవి పేర్కొన్నారు.ఈ ఏడాది నుంచి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కూడా ఉపాధి హామీ కూలీల సేవలను వినియోగించుకోవాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మేలు జరగటమే కాకుండా.. నిర్మాణాలు కూడా వేగంగా ఊపందుకునే అవకాశం ఉంది. ఉపాధి హామీ పథకం కింద సాధారణంగా నీటి కుంటలు, పూడికతీత పిచ్చి మొక్కల తొలగింపు, ఇంకుడు గుంతల నిర్మాణం , పశువుల పాకలు, పంచాయతీ నర్సరీల్లో మొక్కల పెంపకం, పండ్ల తోటల పెంపకం , పశుగ్రాసం పెంపకం , నీటి మళ్లింపు కాలువలు , సీసీ రహదారులు, పాఠశాలల్లో మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వంటి పనులు చేపడతారు. రైతులు, కూలీలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యమిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# అర్బన్ ప్రాంతాల్లో జీ ప్లస్ వన్

వరంగల్, అక్టోబరు 24, పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ఉన్న తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువ దృష్టి పెట్టింది. ఇప్పుడు పట్టణ ప్రాంతాల్లో కూడా పేదలకు ఇల్ల విషయంలో సాయం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన జారీ చేశారు. ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు ఈ పథకం వర్తింపజేస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాల్లో ఇరుకు స్థలాల్లో నివసిస్తున్న పేద ప్రజలకు పక్కా ఇంటి వసతిని కల్పించేలా ఇందిరమ్మ పథకాన్ని వర్తింప చేస్తున్నాం. కనీసం 30 చదరపు మీటర్ల విస్తీర్ణంలో జి ప్లస్ 1 తరహాలో ఇంటిని నిర్మించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం. గ్రౌండ్ ఫ్లోర్లో 200 చదరపు అడుగులు మొదటి అంతస్తులో మరో 200 చదరపు అడుగులు నిర్మించుకునేలా ఈ మేరకు జీవో ఎంస్ నె 69 ద్వారా ఉత్తర్వులు జారీ చేశాం." పట్టణ ప్రాంతాల్లో పేదలకు పక్కా ఇంటి వసతిని కల్పించాలన్న లక్ష్యంతోపాటు, స్థలాల కొరతను దృష్టిలో ఉంచుకుని కొన్ని సడలింపులు ఇచ్చామని మంత్రి తెలిపారు. పట్టణ ప్రాంతాల్లోని పేదలకు పక్కా ఇంటి వసతి కోసం కొద్ది కాలంగా పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై అధ్యయనం చేశామని వెల్లడించారు. రాష్ట్రంలోని అనేక పట్టణాలు, నగరాల్లోని పేదలు సొంత ఇంటిని నిర్మించుకోడానికి తగిన స్థలం లేక, అరకొర వసతులతో తాత్కాలిక ఏర్పాట్లు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని అటువంటి వారి కోసం ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అనేక మంది 60 చదరపు గజాల కంటే తక్కువ విస్తీర్ణంలోని రేకుల షెడ్లు, ఇతరత్రా తాత్కాలిక ఏర్పాట్లతో జీవిస్తున్నారని మంత్రి పొంగులేటి ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఆర్‌సిసి స్లాబుతో పక్కా ఇంటిని నిర్మించాలంటే తగిన స్థలం అందుబాటులో లేదన్నారు. ఈ సమస్యను అధిగమించడానికి పట్టణ ప్రాంతాల్లో జి ప్లస్ 1 నిర్మాణాలకు అనుమతినిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అందచేస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని దశల వారీగా నిర్మాణపు పనుల స్థాయిని బట్టి లబ్ధిదారులకు అందజేస్తామన్నారు.జి+1 విధానంలో పట్టణ ప్రాంతాల్లోని లబ్ధిదారులు 96 చదరపు అడుగుల విస్తీర్ణంలో , 70 అడుగుల విస్తీర్ణంలో వేర్వేరుగా రెండు గదులతోపాటు, కనీసం 35.5 చదరపు అడుగుల్లో వంటగదిని నిర్మించుకోవాలి, ప్రతి ఇంటికి ప్రత్యేకంగా టాయిలెట్, బాత్ రూంలు తప్పనిసరిగా ఉండాలని, ఈ ఇంటి నిర్మాణం ఆర్ సిసి స్లాబ్ తో ఉండాలని, ఇందుకు సంబంధించిన స్ట్రక్చరల్ డిజైన్లకు డిఇఇ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.మొదటి అంతస్తు ? రూఫ్ లెవల్ వరకు నిర్మాణం అయితే రూ. 1 లక్ష , అటు తరువాత గ్రౌండ్ ఫ్లోర్ ? రూఫ్ వేసిన తరువాత రూ.1 లక్ష, ఆపైన ఫస్ట్ ఫ్లోర్‌లో కాలమ్స్, స్లాబ్, గోడల నిర్మాణాలు పూర్తి అయితే రూ.2 లక్షలను, ఇంటి నిర్మాణపు పూర్తి అయిన తరువాత మరో లక్ష రూపాయలను విడుదల చేస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదవాళ్ల ఇంటికోసం ఐదు లక్షల రూపాయిలు ఖర్చు చేయడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఒక ఎత్తు అయితే, పట్టణ ప్రాంతాల్లో మరో ఎత్తు అని, ఇది ప్రభుత్వానికి ఒక సవాల్ అని దీనిని దృష్టిలో ఉంచుకుని, పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.

# బోనస్ అడ్డంకులకు చెక్..

నిజామాబాద్, అక్టోబరు 24, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన ఎన్నికల హామీలలో కీలకమైనది వరిలో సన్నవడ్లకు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ అందించే పథకం. అయితే ఈ పథకం అమలులో ఆలస్యం అవుతోంది. గత యాసంగిలో ధాన్యం కొనుగోలు చేసి ఆరు నెలలు గడుస్తున్నా.. సన్న ధాన్యం బోనస్ డబ్బులు నేటికీ పూర్తిగా చెల్లించలేదు.ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొద్ది మంది రైతుల ఖాతాల్లో మాత్రమే డబ్బులు జమ అయ్యాయి. సుమారు 90 శాతం రైతుల ఖాతాల్లో ఈ బోనస్ డబ్బులు ఇంకా జమ కాలేదు. దీనికి ప్రధాన కారణం సన్న వడ్లకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన కొన్ని ప్రమాణాల పాటించకపోవడమేనని తెలుస్తోంది. కాంగ్రెస్ హామీకి రైతుల్లో విశేష స్పందన లభించింది. అయినప్పటికీ.. బోనస్ సొమ్ము ఖాతాల్లో జమ కాకపోవడంపై రైతుల్లో అసంతృప్తి నెలకొంది. సన్న వడ్లు పండించినప్పటికీ.. నిర్దేశించిన ప్రమాణాలు పాటించకపోవడం వల్ల కొంతమంది రైతులకు బోనస్‌లు జమ కావడం లేదని వ్యవసాయ అధికారులు స్పష్టం చేస్తున్నారు.రైతులు బోనస్ పొందాలంటే ధాన్యం నాణ్యత విషయంలో వ్యవసాయ శాఖ నిర్దేశించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలి. వడ్ల గింజ పొడవు, వెడల్పుల నిష్పత్తి సరిగా ఉండాలి. గింజ పొడవు 6 మిల్లీమీటర్లు, వెడల్పు 2 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండాలి. గ్రెయిన్ కాలిపర్ మెషీన్‌తో కొలిచినప్పుడు.. వడ్ల పొడవు, వెడల్పుల నిష్పత్తి 2.5 మిల్లీమీటర్ల కంటే ఎక్కువగా ఉండే ధాన్యానికి మాత్రమే బోనస్ కోసం ప్రాధాన్యం ఇస్తారు.ఈ కొలతల నిబంధనలు సరిగా లేకపోతే.. ఆ ధాన్యాన్ని సన్నవడ్ల రకంగా గుర్తించడానికి అధికారులు నిరాకరిస్తున్నారు. దీనివల్ల బోనస్ డబ్బులు రైతులకు చేరడం లేదు. సరైన సన్నవడ్ల దిగుబడి పొందాలంటే.. విత్తనాల ఎంపికలో రైతులు తప్పక జాగ్రత్త వహించాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ప్రస్తుతం.. తెలంగాణలో ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోళ్లు మొదలైన సందర్భంగా.. రైతులు తమ పంట నాణ్యత విషయంలో జాగ్రత్తలు తీసుకుని.. బోనస్‌కు అర్హత పొందేలా ప్రయత్నించాలని ప్రభుత్వం సూచిస్తోందిమరో వైపు మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో పేద ప్రజలకు పంపిణీ చేయాల్సిన ప్రభుత్వ సన్నబియ్యం పక్కదారి పడుతున్నట్టు సమాచారం అందుతోంది. నిత్యం నిరుపేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని దళారులు వెంకటియ తండా , గిరిపురం ,చిల్లంచర్ల, గ్రా మాల నుంచి అత్యధికంగా రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తున్నా, సంబంధిత అధికారులు ఈ విషయంపై దృష్టి సారించడం లేదన్న ఆ రోపణలు వినిపిస్తున్నాయి.తెలంగాణ అన్నపూర్ణగా విరాజిల్లుతున్నా, ప్రభుత్వం ఉచితం గా ఇస్తున్న ఈ బియ్యం కొందరి కక్కుర్తి కారణంగా లాభార్జనకు సాధనంగా మారుతోం ది. మరిపెడ మండలం నుండి సూర్యాపేట జిల్లా వంటి సరిహద్దు ప్రాంతాలకు ఈ బి య్యాన్ని రహస్యంగా తరలిస్తున్నట్లు సమాచారం. నల్లబజారులో సాగుతున్న ఈ వ్యా పారంలో, మార్కెట్లో కిలో రూ.50 నుంచి రూ.90 వరకు పలుకుతున్న సన్నబియ్యాన్ని దళారులు రేషన్ కార్డు లబ్ధిదారుల నుండి కేవలం రూ.10 నుండి రూ.15 ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. పేదల ఆకలిని పెట్టుబడి గా మార్చుకొని ఈ దందా గిరిపురం,అనేపురం, చిల్లంచర్ల కేంద్రంగా సాగుతోంది.సేకరించిన ఈ బియ్యాన్ని కాకరావయి ప్రాంతా నికి భారీఎత్తున చేరవేసి, అధిక ధరలకు అమ్ముకుంటూ లాభాలను ఆర్జిస్తున్నారు. దళారుల ముఠా చాకచక్యంగా ఈ అక్రమ రవాణాను నడుపుతున్నా, అధికారులు కేవ లం నామమాత్రపు చర్యలు తీసుకుని, చేతు లు దులుపుకుంటున్నారనే విమర్శలు ఉన్నా యి. నిబంధనలను బేఖాతరు చేస్తూ, పేదల సరుకును దోచుకుంటున్న ఈ అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు ముక్త కంఠంతో డిమాండ్ చేస్తున్నారు. అధికారు లు వెంటనే మేల్కొని ఈ సన్నబియ్యం దారి మళ్లింపును పూర్తిస్థాయిలో అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.సన్నబియాన్ని ప్రతి ఒక్కరు అమ్ముకుంటున్నారు.అలా అమ్ముకోకుండా తినటం వల్ల లబ్ధిదారులకు చాలా ఆరోగ్యంగా ఉంటుంది. దాంట్లో ఒక రకమైన బాల పోషకాలు కలిగిన మెడిసిన్ ఉంటుంది. కాబట్టి దాన్ని తినటం లబ్ధిదారులు ఆరోగ్యకరంగా ఉంటారు.

# గో రక్షక్ ప్రశాంత్ సింగ్ పై కాల్పులు జరిపిన నిందితులను కఠినంగా శిక్షించాలి

## విశ్వహిందూ పరిషత్ డిమాండ్

హైదరాబాద్,గోవులను కాపాడటానికి వెళ్లిన ప్రశాంత్ సింగ్ అలియాస్ సోనూ సింగ్ పై ఇబ్రహీం గ్యాంగ్ కాల్పులు జరపడం అమానుషమని నిందితులను కఠినంగా శిక్షించాలని విశ్వ హిందూ పరిషత్ డిమాండ్ చేసింది. శుక్రవారం ఖైరతాబాద్ చౌరస్తా పై విశ్వ హిందూ పరిషత్ భజరంగ్ దళ్ కార్యకర్తలు కాల్పులకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో శాంతిభద్రతలు క్షిణించాయని ఆరోపించారు. రాష్ట్రంలో గన్ కల్చర్ తాండవిస్తుందని...ప్రభుత్వం అరికట్టకపోతే పరిమాణాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఒకవేళ భజరంగ్ దళ్ కార్యకర్తలు కర్రలతో రోడ్డు మీదకు వస్తే ఎలా ఉంటుందోనన్ని ఊహించుకోవాలన్నారు. ప్రశాంత్ సింగ్ పై అధికారులు తప్పుడు ఆరోపణలు చేయడం కరెక్టు కాదని తెలిపారు.

# కర్నూలు జిల్లాలో మంటల్లో కాలిపోయిన ట్రావెల్స్ బస్సు..

## ప్రయాణికులు మృతి

కర్నూలు,కర్నూలు జిల్లాలో ప్రైవేట్ ట్రావెల్స్ వోల్వో బస్సులో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. కల్లూరు మండలం చిన్నటేకూరు దగ్గర శుక్రవారం తెల్లవారుజామున కావేరి ప్రైవేట్ ట్రావెల్స్కు చెందిన బస్సుకు మంటలు అంటుకున్నాయి. ముందు బస్సు ముందు భాగంలో మంటలు చెలరేగాయి.. ఆ తర్వాత క్రమంగా బస్సు మొత్తానికి మంటలు వ్యాపించాయి. కొద్దిసేపట్లోనే బస్సు మొత్తం పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో పదుల సంఖ్యలో ప్రయాణికులు చనిపోయినట్లు తెలుస్తోంది.. పలువురికి గాయాలు కాగా వారందరిని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులో 40 మంది వరకు ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో 12 మంది బస్సు ఎమర్జెన్సీ డోర్ పగులగొట్టి బయటపడ్డారని చెబుతున్నారు.. ఈ ప్రమాదం నుంచి బస్సు డ్రైవర్, క్లీనర్ తప్పించుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదం కర్నూలుకు 20 కిలోమీటర్ల దూరంలో జరిగింది

**ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి**

కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు దగ్ధమైన ఘటనలో పలువురు చనిపోవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనను అధికారులు దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎస్తో పాటు ఇతర అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. ఉన్నత స్థాయి యంత్రాంగం అంతా ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారు. క్షతగాత్రులకు, బాధితులకు అవసరమైన సహకారం అందించాలని.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సీఎం సూచించారు.

# ఒక్కొక్కరూ దూరమవుతున్నారా

ఒంగోలు, అక్టోబరు 24, కందుకూరు మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి వ్యవహారం వైసీపీలో హాట్ టాపిక్ గా మారింది. అసలు ఆయన పార్టీలో ఉన్నారా? లేదా? అన్న అనుమానం వైసీపీ నేతల్లో కలుగుతుంది. వైసీపీలో మాత్రం యాక్టివ్ గా లేరని మాత్రం ఖచ్చితంగా చెప్పాలి. ఒక రకంగా చూస్తే మానుగుంట మహీధర్ రెడ్డి రాజకీయాల నుంచి వైదొలగారా? లేక ఇతర పార్టీల వైపు చూస్తున్నారా? అన్న అనుమానం ఆ పార్టీ నేతలకు కూడా కలుగుతుంది. మానుగుంట మహీధర్ రెడ్డి కుటుంబానికి మంచి పట్టున్న నియోజకవర్గంలో వైసీపీ కార్యక్రమాలు సక్రమంగా జరగకపోవడం పై కూడా పార్టీ నాయకత్వానికి ఫిర్యాదులు అందినట్లు చెబుతున్నారు. అదే సమయంలో గత ఎన్నికల్లో మానుగుంట మహీధర్ రెడ్డికి టిక్కెట్ కూడా దక్కలేదు ప్రస్తుతం నెల్లూరు జిల్లా ఒకప్పుడు ప్రకాశం జిల్లాలో ఉన్న నియోజకవర్గం కందుకూరు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత 1983 నుంచి చూస్తే ఈ నియోకవర్గంలో టీడీపీ అంత సానుకూల పరిస్థితులు లేవు. 1983 నుంచి 2024 వరకు జరిగిన ఎనిమిది ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 1994, 1999, 2024 ఎన్నికల్లో మాత్రమే విజయం సాధించింది. కందుకూరు నియోజకవర్గం మానుగుంట ఫ్యామిలీకి కంచుకోటే అని చెప్పాలి. మానుగుంట ఫ్యామిలీకి చెందిన మానుగుంట మహీధర్ రెడ్డి, ఆయన తండ్రి ఆదినారాయణ రెడ్డి ఇక్కడ నుంచి చెరో మూడు సార్లు మొత్తంగా ఆరు సార్లు విజయం సాధించారు. మానుగుంట మహీధర్ రెడ్డి తండ్రి మానుగుంట ఆదినారాయణ రెడ్డి 1972లో ఇండీపెండెంట్‌గా విజయం సాధించారు. 1983, 1985లో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం ప్రభంజనం వీచినా కందుకూరులో మాత్రం ఆదినారాయణ రెడ్డి విజయం సాధించారు. గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో... అయితే గత ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ కందుకూరు టిక్కెట్ ను మానుగుంట మహీధర్ రెడ్డికి కాదని బుర్రా మధుసూదన్ యాదవ్ కు ఇచ్చారు. ఆయనను కనిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉండగా అక్కడి నుంచి మార్చి కందుకూరు టిక్కెట్ ఇచ్చారు. దీంతో అప్పటి నుంచి మానుగుంట మహీధర్ రెడ్డి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఎక్కువగా ఆధ్మాత్మిక కార్యక్రమాలకు పరిమితమవుతున్నారు. ఇటీవల తిరిగి జగన్ మానుగుంట మహీధర్ రెడ్డితో మాట్లాడేందుకు ప్రయత్నించినా సున్నితంగా తిరస్కరించారంటున్నారు. ఇటీవల జరిగిన కందుకూరు నియోజకవర్గంలో జరిగిన హత్య విషయంలోనూ మానుగుంట మహీధర్ రెడ్డి కనిపించకపోవడం కూడా ఈ ఊహాగానాలకు మరింత ప్రచారాన్ని పెంచింది. మొత్తం మీద ఒక కీలక నేత, పట్టున్న నేత మానుగుంట మహీధర్ రెడ్డి రాజకీయాల్లో ఉంటారా? లేదా? అన్న దానిపై స్పష్టత లేదు.

# టార్గెట్ అనిత

శ్రీకాకుళం, అక్టోబరు 24, వైసీపీ నేతలకు హోంమంత్రి వంగలపూడి అనిత టార్గెట్ అయ్యారనిపిస్తుంది. తరచూ వంగలపూడి అనిత జగన్ ను ఏకవచనంతో సంభోదించడంతో పాటు జగన్ ను పులివెందుల ఎమ్మెల్యేగా పదే పదే అనిత మాట్లాడుతుండటతో వైసీపీ నేతలు ఆమెను లక్ష్యంగా చేసుకున్నారన్న అభిప్రాయంలో టీడీపీ నాయకత్వం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుతం ఏదో ఒక ఘటన జరుగుతుంది. హత్యలు, అత్యాచారాలు జరిగినప్పుడల్లా వైసీపీ నేతలు వెంటనే అక్కడకు వాలిపోయి శాంతిభద్రతల సమస్య అంటూ గళమెత్తుతున్నారు. కందుకూరులో వాహనంతో తొక్కించి చంపిన ఘటన కావచ్చు. తునిలో బాలికపై టీడీపీ నేత అత్యాచారానికి ప్రయత్నించిన ఘటన కావచ్చు. అనిత పైనే వైసీపీ నేతలు విమర్శలు ఎక్కుపెడుతున్నారు.. ఇక వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలో బల్క్ డ్రగ్ పార్క్ పై కూడా వైసీపీ అక్కడి మత్స్యకారులకు అండగా నిలిచింది. అక్కడి మత్స్యకారులు తమ ప్రాంతంలో బల్క్ డ్రగ్ పార్క్ అవసరం లేదని ఆందోళన చేస్తున్నారు. అయితే జగన్ ఆదేశాల మేరకు వైసీపీ నేతలు నిన్న రాజయ్యపేట గ్రామానికి వెళ్లారు. అక్కడ బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న మత్స్యకారులకు మద్దతు ప్రకటించారు. జగన్ కూడా త్వరలోనే ఈ ప్రాంతంలో పర్యటిస్తారని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. పెంచుతుందని భావిస్తున్నారు. మరొకవైపు రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పుతున్నా, తమ పార్టీ కార్యకర్తలపై నమోదవుతున్న అక్రమ కేసులతో పాటు, పలు అంశాలు వైసీపీ అధినేత జగన్ పై చేస్తున్న విమర్శలు హోంమంత్రి అనితను లక్ష్యంగా చేసుకున్నారని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే వైసీపీ నేతలు మాత్రం తాము వంగలపూడి అనితను ఎందుకు లక్ష్యంగా చేసుకుంటామని, ఒక ఘటన జరిగినప్పుడు ప్రతిపక్ష పార్టీగా ఖచ్చితంగా స్పందిస్తామని, హోంమంత్రిగా ఎవరున్నా తమ రియాక్షన్ అలాగే ఉంటుందని, ఇందులో ప్రత్యేకించి ఒకరిని లక్ష్యంగా చేసుకునేది ఉండదని వైసీపీ నేతలు అంటున్నారు.

# ఆల్ ఈజ్ వెల్ కాదా




భీమవరం, అక్టోబరు 24, కూటమి లో అంతా బాగానే ఉన్నట్టు అటు సీఎం చంద్రబాబు, డిప్యుటీ సీఎం పవన్ కళ్యాణ్ కేడర్‌కు సర్ది చెబుతూనే ఉంటారు. కానీ ఎప్పటికప్పుడు వాళ్లలో ఉన్న బేదాభిప్రాయాలు చాలా అంశాల్లో బయటపడుతూనే ఉన్నాయి. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒకే అధికారి అంశంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేయడం కూటమిని ఉలిక్కిపడేలా చేసింది అనడంలో అనుమానమే లేకుండా పోయింది. భీమవరం డీఎస్పీ జయసూర్యపై చాలాకాలంగా ఆరోపణలు ఉన్నాయి. స్థానికంగా పేకాట, జూదం లాంటి వాటిని ప్రోత్సహించడంతోపాటు ఎవర్నీ లెక్క చేయడం లేదనేది ఆయనపై ఉన్న ఆరోపణ. దానితో ఆయన్ను గతంలో ట్రాన్స్ఫర్ చేసినా మళ్ళీ భీమవరానికి పోస్టింగ్ తెచ్చుకోవడం స్థానిక ఎమ్మెల్యే (జనసేన ) తన అభిప్రాయానికి కూడా ఈ ఇష్యూలో విలువ లేదనడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్వయంగా ఈ అంశంలో కలుగజేసుకున్నారు. డీజేపీని దీనిపై సమాచారం కోరడంతో వెంటనే రియాక్ట్ అయిన సీఎం, హోంమంత్రి, డీజీపీ సదరు అధికారిపై చర్యలు తీసుకున్నారు. హోంమంత్రి అనిత దీనిపై మాట్లాడుతూ కూటమిలో అంతా బానే ఉందని పవన్ ఆ అధికారిపై స్పందించక ముందే తమ వద్ద సమాచారం ఉందని అందుకే వెంటనే యాక్షన్ తీసుకున్నమని సర్ది చెప్పుకొచ్చారు. అయితే ముందుగానే జయసూర్య వ్యవహారంపై సమాచారం హోంశాఖ వద్ద ఉంటే ఇన్నాళ్లు తనకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం ఎందుకు చెయ్యలేదు అనే ప్రశ్నకు సమాధానం లేదు. ఇక లేటెస్ట్‌గా డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు మాట్లాడుతూ ఆ అధికారి చాలా మంచివాడు అని తనపై పవన్ కళ్యాణ్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని అనడం తీవ్ర సంచలనం సృష్టించింది. అంటే స్థానిక ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు)పవన్‌కు తప్పు సమాచారం ఇచ్చారని ఆయన అభిప్రాయమా అన్న విషయం చెప్పనే లేదు. ఒకవేళ

## పవన్ వర్సెస్ రఘురామ...

జయసూర్య అంత మంచి అధికారి అయితే కూటమి ప్రభుత్వం ఎందుకు యాక్షన్ తీసుకుంది అనే దానికీ ఆయన క్లారిటీ ఇవ్వలేదు. పైగా కొన్ని రకాల పేకాటకు అనుమతి ఉందంటూ ఆయన చెప్పుకు వచ్చారు. ఇప్పుడు అంతా "ంశ్రీశ్రీ తిబ చివశ్రీశ్రీ" అంటూ చెప్పుకొస్తున్న కూటమి అధినేతల మధ్య రఘు రామ కృష్ణ రాజు మాటలు పెద్ద గందరగోళాన్నే సృష్టించాయి. ఏపీ రాజకీయాల్ని గమనిస్తే ఒక్క విషయం మాత్రం స్పష్టంగా అర్ధమవుతోందని విశ్లేషకులు అంటారు. అదే 'పవన్ కళ్యాణ్‌కు కోపం వచ్చే ఏ పనీ చంద్రబాబు, లోకేష్ చేయడం లేదు ". పవన్ చెప్పిన ప్రాంతంలో వెంటనే రోడ్లు పడుతున్నాయి. పవన్'లులు'పై విమర్శలు చేస్తే వెంటనే చంద్రబాబు కూడా వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిన్న మొన్నటి కందుకూరు బాదితులకు అంతటి ఉదార నష్ట పరిహారం ప్రకటన వెనుక కూడా పవన్ కి ఆ అంశంలో కోపం రాకూడదనే ఆలోచన అనే వాదన ఉంది. పవన్‌కి కోపం వస్తే బీజేపీ అధిష్టానానికి కోపం వచ్చినట్టే అని ప్రస్తుతం టీడీపీ భావిస్తోంది అనేది రాజకీయ వర్గాల అభిప్రాయం. అదే టీడీపీ చర్యల్లో స్పష్టంగా కనపడుతోంది. కూటమిలోని కింది స్థాయి నేతల్లో ఇది కనపడడం లేదు. తమను లెక్కల్లోకి తీసుకోవడం లేదని టీడీపీ నేతలపై జనసేన ఎమ్మెల్యే లు, ఇతర నేతలు పదే పదే ఆరోపించినా పవన్ వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేసుకుంటూ వచ్చారు. కానీ ఇప్పుడు క్షేత్రస్థాయి పరిస్థితి పవన్‌కు అర్ధం కావడంతో ఆయనే కొన్ని అంశాలపై సీరియస్ కావడం మొదలు పెట్టారు. ఇది టీడీపీ అధి నాయకత్వాన్ని కాస్త ఆలోచనలో పడేసింది. ఇలాంటి పరిస్థితిల్లో ఒక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిపై పవన్ విమర్శలు చేయడం వెంటనే ప్రభుత్వం స్పందించి అతనిపై చర్యలు తీసుకోవడం వరకూ బాగానే ఉన్నా ఇప్పుడు అదే అధికారికి అధికార టీడీపీ ఎమ్మెల్యే అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘు రామ కృష్ణరాజు మద్దతుగా మాట్లాడడం కూటమిని ఉలిక్కిపడేలా చేసింది. దీనితో చంద్రబాబు,పవన్ కళ్యాణ్,లోకేష్, అనిత లాంటి వాళ్ళు చెబుతున్నట్టు నిజంగా కూటమిలో అంతా "అల్ ఈజ్ వెల్ " అనే మాట నిజమేనా అన్న కొత్త చర్చ ఏపీ ప్రజల్లో మొదలైంది. అయితే డిప్యూటీ స్పీకర్, ఉండి టీడీపీ ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు మాత్రం అదే డీఎస్పీకి క్లీన్ చిట్ ఇవ్వడం ఇప్పుడు కూటమి పార్టీల్లో చర్చనీయాంశంగా మారింది. డీఎస్పీ జయసూర్యకు మంచి ట్రాక్ రికార్డు ఉందని రఘురామ కృష్ణరాజు కితాబిచ్చారు. పశ్చిమ గోదావరి జిల్లాల్లో జూదంపై పోలీసులు పట్టిష్టమైన నిఘా పెట్టారని అన్నారు. అందుకే డీఎస్పీపై ఆరోపణలు కొందరు పనిగట్టుకుని చేస్తున్నారని రఘురామ కృష్ణరాజు అభిప్రాయపడ్డారు. తన నియోజకవర్గమైన ఉండిలో ఎలాంటి జూదం జరగడం లేదని, పేకాట శిబిరాలు నడవడం లేదని స్పష్టం చేశారు. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ డీఎస్పీపై నివేదిక కోరితే డిప్యూటీ స్పీకర్ మాత్రం క్లిన్ చిట్ ఇవ్వడం హాట్ హాట్ గా మారింది నిజానికి గోదావరి జిల్లాల్లో పేకాట అనేది సాధారణమని, కోడిపందేలు ఎలాగో పేకాట కూడా అలాగే ఆడుకుంటారని, అది జూదం కాదని కొందరు టీడీపీ నేతలు అంటున్నారు. కానీ డీఎస్పీ జయసూర్య మాత్రం జూదగృహాలను ప్రోత్సహిస్తున్నారని పవన్ కల్యాణ్ కు సమాచారం ఇచ్చిందెవరన్న దానిపై టీడీపీ నాయకత్వం ఆరా తీస్తున్నట్లు తెలిసింది. పశ్చిమ గోదావరి జిల్లాలో జనసేన ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. భీమవరం ఎమ్మెల్యే జనసేనకు చెందిన వారే కావడం విశేషం. ఈ నేపథ్యంలో డీఎస్పీ వ్యవహారంలో పవన్ కల్యాణ్ అలా ఎందుకు స్పందిచాల్సి వచ్చింది? వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎందుకు రియాక్ట్ కావాల్సి వచ్చిందన్న దానిపై మాత్రం క్లారిటీ లేదు. మొత్తం మీద ఏదో జరుగుతుందన్న అనుమానం మాత్రం టీడీపీ అగ్రనాయకత్వంలో బయలుదేరింది. ఎస్పీ ఇప్పటికే డీఎస్పీ జయసూర్యపై విచారణ జరుపుతున్నారు. విచారణ జరుగుతున్న సమయంలో డిప్యూటీ స్పీకర్ ఈ వ్యాఖ్యలు చేయడంపై చర్చ నడుస్తుంది

# గూగుల్ డేటా సెంటర్..వంద అనుమానాలు

విశాఖపట్టణం, అక్టోబరు 24, గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ వైజాగ్‌లో ఎంటరవుతోంది. ఇంటర్నెట్ ప్రపంచాన్నే తన గుప్పిట్లో పెట్టుకున్న గూగుల్.. ప్రపంచంలోనే అతిపెద్ద ంఎ హబ్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తోంది. ఇంతవరకూ అమెరికా బయట గూగుల్ ఇంత భారీ ప్రాజెక్టు ఏర్పాటు చేయలేదు. ఏకంగా లక్షా 30వేల కోట్ల పెట్టుబడి వస్తున్నట్లు ప్రకటించింది. ఇంత పెద్ద సంస్థ అంత పెద్ద పెట్టుబడిని పెడుతుంటే.. అది రాష్ట్రానికి గర్వకారణంగానే ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్టుపై సంబరం ఎంతుందో ఆందోళన కూడా అదే స్థాయిలో ఉంది. ఒక బిగ్ జెయింట్ వచ్చినప్పుడు.. ఎలాంటి ఎకోసిస్టమ్ వస్తుందన్న దానికి హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ ఉదాహరణగా ఉంది. ఇప్పుడు అదే సిమిలారిటీ వైజాగ్‌లో కనిపిస్తోంది. కానీ మరి అలాంటి డవలప్‌మెంట్ ఇక్కడ వస్తుందా..? ప్రభుత్వం చెప్పే ఉద్యోగాలు రావు అని, పర్యావరణపరంగా సమస్యలు అని.. ఈ ప్రభుత్వం గూగుల్‌ను రప్పించడం కోసం ఉదారంగా చాలా తాయిలాలు ఇచ్చేసిందని.. ప్రచారం జరుగుతోంది. ఇంత జరుగుతున్నప్పుడు.. ప్రభుత్వం వైపు నుంచి దానిపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. గూగుల్ రాకపై అధికార ప్రకటన వచ్చింది, ఆ తర్వాత సంబంధిత మంత్రి లోకేష్ మీడియా సమావేశంలో చాలా విషయాలు చెప్పారు. అయినా కానీ కొన్ని ప్రశ్నలు అలాగే మిగిలిపోయాయి. దీనిపై ప్రభుత్వం నుంచి మాత్రం క్లారిటీ రావడం లేదు. లక్ష కోట్లకు పైగా పెట్టుబడి అంటే.. ఆ స్థాయిలో ఉద్యోగాలు ఉండాలి కదా.. ప్రభుత్వం ఏకంగా 1.8లక్షల ఉద్యోగాలు వస్తాయంటోంది. దీనిపైనే ఎక్కువ సందేహాలున్నాయి. మామూలుగా ఓ డేటా సెంటర్‌లో 200 కు మించి శాశ్వత ఉద్యోగాలు ఉండవని లెక్కలు చెబుతున్నాయి. పరోక్ష ఉద్యోగాలు ఓ 600 ఉంటాయి. అంటే మొత్తం 1000కి మించి వచ్చే అవకాశం లేదు. నిర్మాణ సమయంలో 20వేల మందికి తాత్కాలిక ఉద్యోగాలు ఉంటాయి. వైసీపీ ప్రభుత్వంలో అదానీ సెంటర్ 300 మెగావాట్లతో ఏర్పాటు చేస్తున్నప్పుడు.. 39వేల ఉద్యోగాలు వస్తాయని స్వయంగా అప్పటి సీఎం జగన్ చెప్పారు. ఇప్పుడు వస్తోంది.. దానికి 3రెట్లు ఉంది. అంటే లక్షా 20వేల ఉద్యోగాలు రావాలి... డేటా సెంటర్‌తో పాటు.. ఐటీ పార్క్, స్కిల్ యూనివర్సిటీ కూడా ఉంది అందుకే అన్ని ఉద్యోగాలు చెప్తామంటోంది. అప్పటి ఐటీ మంత్రి గుడివాడ అమరనాథ్ ఉద్యోగాల గురించి ప్రశ్నిస్తున్నారు. కానీ అన్ని ఉద్యోగాలు ఎలా వస్తాయని ప్రభుత్వం నుంచి అధికారికంగా క్లారిటీ ఇవ్వడం లేదు. డేటా సెంటర్ కాకుండా ఇంకేమైనా వస్తాయా..?డేటా సెంటర్ కోసం తుర్లవాడలో 200 ఎకరాలు, ఆనందపురం ముడసర్లోవలో 100 ఎకరాలు, రాంబిల్లిలో 160 ఎకరాలు తీసుకున్నారు. ఈ మూడూ ఒకచోట లేవు. ఈ మూడు చోట్ల కలిపి క్లస్టర్ వస్తోందా.. లేదా వేరు వేరు ప్రాజెక్టులా.. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. పెద్ద ప్రాజెక్టు రావాలన్నా ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ జరగాలి.. ఈ ప్రాజెక్టు కోసం ఆ అసెస్‌మెంట్ జరిగిందా.. జరిగితే దాని ఇంపాక్ట్ ఏంటి.. అన్నది ఎక్కడా పబ్లిక్ డాక్యుమెంట్ లేదు. ఈ ప్రాజెక్టు వల్ల పర్యావరణంపై పడే ప్రభావం ఏంటన్నదానిపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వడం లేదు. పర్యావరణ ప్రభావ అంచనా కోసం పబ్లిక్ హియరింగ్ జరపాలి. బహుశా దానిని ముందు ముందు నిర్వహిస్తారా లేక అన్ని అనుమతులు ఇచ్చేశారా... దీని గురించి చెప్పడం లేదు. ప్రాజెక్టుకు సంబంధించిన ఏ నివేదికలు బయట పెట్టడం లేదు కాబట్టి భూ కేటాయింపులు రద్దు చేయాలని హ్యూమన్ రైట్స్ ఫోరమ్ డిమాండ్ చేస్తోంది. గూగుల్ లాంటి భారీ ప్రాజెక్టును ఆకర్షించడానికి ఇన్సెంటివ్‌లు ఇవ్వాల్సి ఉంటుంది. అందులో ఏం తప్పు లేదు. చాలా సందర్భాల్లో సంప్రదింపుల ద్వారా ఇది జరుగుతుంది. ఒక్కో సందర్భంలో ఇలాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును తీసుకురావడానికి.. ఇతర రాష్ట్రాలతో పోటీని తట్టుకోవడానికి ఎక్కువుగానే రాయితీలు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే గూగుల్‌తో వస్తున్న లాభం కంటే.. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలే ఎక్కువ అని విమర్శలు వచ్చాయి. కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే.. ఏపీ ప్రభుత్వం 22వేల కోట్ల రాయితీలు ఇచ్చిందని.. చెప్పారు. ఏపీలో ఉన్న ఆర్థిక పరిస్థితికి అంత అవసరమా.. ఇది రైట్ ఇన్వెస్ట్‌మెంట్ కాదు అని ఆయన విమర్శించారు. గూగుల్‌కి ఏమిచ్చారు అన్నది స్పష్టంగా ఎక్కడా చెప్పలేదు. మనీ కంట్రోల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో లోకేష్ మాత్రం భూమిని ఊరికే ఇవ్వలేదని మార్కెట్ ప్రైస్‌లో కొంత డిస్కౌంట్ ఇచ్చామని చెప్పారు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భూమి విలువలో 25శాతం, కమర్షియల్ విద్యుత్‌లో యూనిట్‌కు ఒక రూపాయి... స్టేట్ జీఎస్టీ ఎస్జీఎస్టీలో పూర్తిగా మినహాయింపు, స్టాంప్ డ్యూటీ, ఎలక్టిసిటీ డ్యూటీ మినహాయింపులు ఇఛ్చారని చెబుతున్నారు. దీని ద్వారా వచ్చే లాభం ఇన్ సెంటివ్ లను మించి ఉంటుందని ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదు. మిగతా రాష్ట్రాల్లో ఈ స్థాయిలో రాయితీలు లేవని చెబుతున్నారు. ఇప్పుడు ప్రజల్లో ఆందోళనకు కారణమైన అంశం ఇది. ఇతర దేశాల్లో డేటా సెంటర్లపై వ్యతిరేకత ఉందని.. దీనికి భారీ ఎత్తున నీళ్లు అవసరం అవుతాయని.. వైజాగ్‌లో డేటా సెంటర్ చుట్టుపక్కల భూగర్భ జలాలు అడుగంటి పోతాయని.. అక్కడ భూములు కొనొద్దని చాలా ప్రచారాలు జరుగుతున్నాయి. ఈ ఆందోళనలను ప్రభుత్వం పట్టించుకోవాలి. ఈ డేటాసెంటర్‌కు ఎంత నీరు అవసరం అవుతుందన్న డాక్యుమెంట్ లేదు. అయితే ఓపెన్ ంఎ సోర్సుల ద్వారా అంచనా కట్టింది ఏంటంటే.. గూగుల్ డేటా సెంటర్‌కు ప్రతిరోజూ 11-19 మిలియన్ లీటర్ల నీరు అవసరం అని లెక్క గట్టారు. వైజాగ్ కు సరిపడా నీరు అవసరం అవుతుందా అని పరిశీలిస్తే.. అంత ఉండకపోవచ్చు. విశాఖపట్టణానికి ప్రతిరోజూ 400 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం అవుతోంది. ఏడాదికి 146 బిలియన్ లీటర్లు అవసరం.. డేటా సెంటర్‌కు ఏడాదికి 4-7 బిలియన్ లీటర్లు అవసరం. విశాఖ అవసరాల్లో 3-5% అవసరం అవుతుందని అర్థం అవుతోంది. ఈ లెక్కల ప్రకారం ఏడాదికి 0.25ఓఅ అవసరం. అయితే ఇది అధికారిక సమాచారం కాదు. ఇది గోదావరి నుంచి ఇస్తామని చెబుతున్నారు కానీ.. ఏంత అనే క్లారిటీ లేదు. ఇది మరో ముఖ్యమైన విషయం. దీనిపై కూడా ప్రభుత్వం నుంచి ఎంత అవసరమో చెప్పలేదు. ఓపెన్ సోర్సులో ఉన్న సమాచారం ప్రకారం 1 ఉచి డేటా సెంటర్‌ను ఒక గంట నిర్వహించాలంటే.. గిగా వాట్ విద్యుత్ అవసరం. ఇది ఒక రోజుకు 24 మిలియన్ వాట్ అవర్ అవసరం అవుతుంది. వైజాగ్ సిటీ మొత్తం ఉపయోగించేది రోజులు 18 మిలియన్ వాట్ అవర్. అంటే వైజాగ్ వాడే విద్యుత్ కంటే.. 30శాతం ఎక్కువ. ఈ లెక్కలు కరెక్టు అని కాదు.. అందుబాటులో ఉన్న సమాచారం మాత్రమే. అయితే దీనిపై లోకేష్ ఓ క్లారిటీ ఇచ్చారు. దీని కోసం ప్రత్యేకంగా గ్రిడ్ ఏర్పాటు చేస్తున్నామంటున్నారు. ఎంత విద్యుత్ అవసరమో చెప్పలేదు కానీ.. ఆ విద్యుత్ మొత్తం రెన్యువల్ ఎనర్జీ.. అంటే సోలార్, విండ్, స్టోరేజ్ ద్వారా చేస్తామన్నారు. ప్రత్యేకమైన గ్రిడ్ ఏర్పాటుకు గూగుల్ పెట్టుబడి పెడుతుందని.. ఆ విద్యుత్‌లో తాము డిస్కౌంట్ ఇస్తామని లోకేష్ చెప్పారు. అయితే ఈ గ్రిడ్ ద్వారా వచ్చే విద్యుత్ సరిపోతుందా.. పీక్ అవర్స్ లో సరిపోకపోతే.. థర్మల్ విద్యుత్ వాడాల్సి ఉంటుందన్న విమర్శలు ఉన్నాయి. దీనిపై స్పష్టత లేదు, గూగుల్ విషయంలో మరో విమర్శ.. ఇది చాలా రహస్యంగా ఉంచడం గురించి. పెట్టుబడులు కన్‌ఫామ్ అయ్యే వరకూ రహస్యంగా ఉంచడం అనేది వ్యూహాత్మక నిర్ణయమే. కానీ పారదర్శకతపై సందేహాలు వస్తున్నప్పుడు క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది. గూగుల్ పెట్టుబడి పెట్టడానికి ముందు రోజు కూడా ప్రభుత్వ అధికారిక ప్రెస్‌నోట్‌లో 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి అన్నారు. కానీ.. ఒప్పందం కుదిరిన తర్వాత.. అది 15 బిలియన్ డాలర్లు అని చెప్పారు. ఏకంగా 40వేల కోట్ల పెట్టుబడి పెరిగి పోయింది. ఒక్క రోజులో అంత పెరుగుదల ఎలా సాధ్యం అయింది.? గూగుల్‌తో పాటు.. అదానీ, ఎయిర్‌టెల్ చేరాయి. ఇదంతా ఎలా జరిగిందన్న విషయంలో పారదర్శకత లేదన్న వ్యాఖ్యానాలు ఉన్నాయి. ఇవి కాకుండా.. డేటా సెక్యూరిటీ.. డేటా సావరినీటి వంటి విషయాలపైనా చర్చ జరుగుతోంది. అయితే ఇండియాకు సంబంధించిన డేటా దేశం దాటి పోదని.. ఆ విషయంలో చట్టపరమైన రక్షణ ఉందని లోకేష్ చెప్పారు.

# అన్నిమంచి శకునాలే...

విజయవాడ, అక్టోబరు 24, ఆంధ్రప్రదేశ్ కు అన్నీ శుభశకునాలే. ఒకవైపు విశాఖకు ఐటి దిగ్గజ సంస్థలు వస్తున్నాయి. ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు ఒప్పందం కూడా కుదిరింది. ఇది మిగతా రాష్ట్రాల్లో కూడా చర్చకు దారితీస్తోంది. ఇంకోవైపు అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఒకవైపు విశాఖకు ఐటి పరిశ్రమలు.. ఇంకోవైపు అమరావతికి విదేశీ పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. ప్రస్తుతం ఏపీ సీఎం చంద్రబాబు దుబాయ్ పర్యటనలో ఉండగా అక్కడి పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అందులో భాగంగా శోభ గ్రూప్ చైర్మన్ పిఎన్సి మీనన్ తో చంద్రబాబు భేటీ అయ్యారు. అమరావతిలో అధునాతన లైబ్రరీ ఏర్పాటు కోసం 100 కోట్ల రూపాయల విరాళం ప్రకటించింది శోభ గ్రూప్ ఆఫ్ కంపెనీస్. ఇది నిజంగా అమరావతికి శుభవార్త.ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా అమరావతిని నిర్మించాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం. నవ నగరాలను నిర్మించి ప్రపంచ పటంలో అమరావతికి చోటు కల్పించాలన్నది చంద్రబాబు లక్ష్యం. అందుకే అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రపంచం గుర్తించేలా నిర్మాణాలు చేపడుతున్నారు. అందులో భాగంగా వరల్డ్ క్లాసు లైబ్రరీ ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. అదే విషయాన్ని తన దుబాయ్ పర్యటనలో శోభ గ్రూప్ చైర్మన్కు చెప్పడంతో ఆయన అంగీకరించారు. 100 కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. చంద్రబాబు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. విశాఖలో జరిగే పెట్టుబడుల సదస్సుకు ఆహ్వానించారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పి4 కార్యక్రమం గురించి కూడా ఆయనకు వివరించారు సీఎం చంద్రబాబు.

# రోజూ ఇదో చెంచా తింటే .. చిరుత పులిలా చెలరేగిపోతారు!



అవిసె గింజలు, చిన్నవిగా కనిపించే ఈ గింజలు, ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం చాలా గొప్పది. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. అనేక రోగాలను తగ్గించే గుణాలు ఈ గింజల్లో ఉన్నాయి. రోజూ ఒక చెంచా అవిసె గింజల పొడిని తీసుకోవడం వలన మన శరీరానికి ఎన్నో విధాలుగా మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. దీనివల్ల రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.! జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో చాలా ముఖ్యమైనది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది, పేగు కదలికలను సులభతరం చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాకుండా, ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన అతిగా తినడం తగ్గుతుంది, బరువు నియంత్రణలో కూడా సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఈ గింజలలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారం నుండి చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది, దీని వలన రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా ఉంటాయి. ఇది మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అవిసె గింజలలో ఫైబర్ , ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ రెండూ బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన తక్కువ ఆహారం తీసుకుంటాము. ఆరోగ్యకరమైన కొవ్వులు జీవక్రియను పెంచుతాయి . కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం , జుట్టు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి, పొడిబారకుండా చేస్తాయి . చర్మం మృదువుగా మరియు కాంతివంతంగా ఉండటానికి సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తాయి . చర్మ వ్యాధులను నివారిస్తాయి. అలాగే, అవిసె గింజలు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచుతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ సమస్యలను తగ్గిస్తుంది. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు , లిగ్నాన్స్ ఉంటాయి. ఈ రెండింటికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలిక మంట అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది, అవిసె గింజలు దీన్ని నివారించడంలో సహాయపడతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి అవిసె గింజలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అవిసె గింజలలో యాంటీఆక్సిడెంట్లు , పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థ వ్యాధులు , ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ ఉంటాయి. ఇవి ఫైటోఈస్ట్రోజెన్‌లు, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ లాగా పనిచేస్తాయి. లిగ్నాన్స్ మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి, ముఖ్యంగా రుతుక్రమం ఆగిన తర్వాత వచ్చే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాన్సర్ నివారణకు సహాయపడుతుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ , యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ రెండింటికి క్యాన్సర్ నివారణ లక్షణాలు ఉన్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, అవిసె గింజలు రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, ఈ విషయంలో మరింత పరిశోధన అవసరం. ఎలా తీసుకోవాలి: అవిసె గింజల పొడిని రోజుకు ఒక చెంచా తీసుకోవడం చాలా సులభం. మీరు దీన్ని వివిధ రకాలుగా తీసుకోవచ్చు. దీనిని స్మూతీలలో కలుపుకోవచ్చు. పెరుగు లేదా ఓట్‌మీల్‌లో కలిపి తీసుకోవచ్చు. సలాడ్‌లు లేదా కూరగాయలపై చల్లుకోవచ్చు. బేకింగ్ వంటకాల్లో ఉపయోగించవచ్చు. నేరుగా నీటితో కలిపి తీసుకోవచ్చు. అయితే అవిసె గింజలను ఎప్పుడూ వేయించకుండా లేదా వేడి చేయకుండా తీసుకోవాలి. వేడి చేస్తే వాటిలోని పోషకాలు తగ్గిపోతాయి. ఈ పొడిని నిల్వ చేయడానికి గాలి చొరబడని కంటైనర్‌లో రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. అవిసె గింజల పొడిని తీసుకునేటప్పుడు తగినంత నీరు త్రాగాలి, ఎందుకంటే అవి ఫైబర్ అధికంగా కలిగి ఉంటాయి. మీరు ఏదైనా వైద్యపరమైన సమస్యలతో బాధపడుతుంటే లేదా మందులు వాడుతుంటే, అవిసె గింజల పొడిని తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# పరగడుపున ఈ నీళ్లను తాగితే... షుగర్ తో పాటు వంద రోగాలకు స్వస్తి!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలి అనుకునేవారు ప్రతిరోజు మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే దినుసులను గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించాలి. అలా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో మెంతులు ఒకటి. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున తాగితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. మెంతులు మీ డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. బరువు పెరగకుండా నిరోధిస్తుంది. మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. మెంతి గింజల నీటితో ఆరోగ్యం ప్రతిరోజు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మెంతి గింజలను రాత్రిపూట నానబెట్టి పరగడుపున తాగితే మీ జీవక్రియ వేగవంతం కావడమే కాకుండా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం పరగడుపున మెంతి గింజల నీళ్లను తాగితే జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థలోని ఆహార కదలికలను ప్రోత్సహించడంతోపాటు మలబద్ధకాన్ని నివారిస్తాయి. బరువును తగ్గించే మెంతి గింజల నీళ్ళు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా డయాబెటిస్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. మెంతి గింజల నీరు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది .మెంతి గింజలలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి, గుండె జబ్బులను నివారించడానికి ఉపయోగపడుతుంది. మెంతి గింజల నీళ్లు మన బరువును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇది మనకు కడుపు నిండిన భావనను కలిగించి అధిక ఆహారం తీసుకోకుండా చేస్తుంది. మెంతి గింజల నీళ్లతో రోగ నిరోధక శక్తి మెంతి గింజల నీళ్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మెంతి గింజలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మొటిమలు లేదా మచ్చలను తగ్గించడంలో సహాయ పడతాయి. మెంతి గింజల నీళ్లు రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు, శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది నొప్పులను, వాపులను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ వంటి లక్షణాలను తగ్గించడానికి కూడా మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజల నీళ్ళతో జుట్టుకు ఆరోగ్యం మెంతి గింజలు నీళ్లు గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. మహిళలలో రుతు సమస్యలను తగ్గిస్తాయి. జుట్టు పెరుగుదలకు మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజలు ప్రోటీన్, నికోటినిక్ ఆమ్లానికి మంచి మూలం. ఇవి జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెంతి గింజల నీళ్లు తాగడం వల్ల ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.







# ఈ మసాలా దినుసులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు!




మన నిత్యజీవితంలో ఉపయోగించే మసాలా దినుసులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి అనే విషయం ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా తెలుసుకోవాలి. మసాలా దినుసులను మనం వివిధ రకాల వంటకాలలో సువాసనను, రుచిని పెంచడానికి ఉపయోగిస్తూ ఉంటాం. అయితే అటువంటి మసాలా దినుసులు మనకు కావాల్సిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగున్నాయి .అవి మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తున్నాయి. వాటి గురించి ప్రస్తుతం తెలుసుకుందాం. లవంగాలు లవంగాలలో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. లవంగాలు వంటల రుచిని పెంచడమే కాకుండా జలుబు, దగ్గు, పంటి నొప్పి వంటి సమస్యలకు ఎంతో బాగా పనిచేస్తాయి. లవంగాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మన జీర్ణక్రియ, అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను లవంగాలు నివారిస్తాయి. యాలుకలు వివిధ వంటకాలలో ఉపయోగించే యాలకులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. యాలుకలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రించబడుతుంది. డిప్రెషన్ ను తగ్గించడానికి యాలుకలు ఎంతో ఉపయోగపడతాయి. యాలకులు జీర్ణక్రియను మెరుగుపరిచి జీర్ణ సంబంధిత సమస్యలకు పరిష్కారంగా ఉంటాయి. ఒత్తిడిని, ఆందోళనను తగ్గించడంలో యాలుకలు ఎంత బాగా ఉపయోగపడతాయి. దాల్చిన చెక్క దాల్చిన చెక్క మనకు ఆరోగ్యాన్ని ఇవ్వడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును తగ్గిస్తుంది. డయాబెటిస్ తగ్గించడానికి కూడా ఎంతగానో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్కలో మన చర్మానికి ఆరోగ్యాన్నిచ్చే గుణాలు కూడా ఉన్నాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. బిర్యానీ ఆకు బిర్యానీ ఆకు మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. ఇది యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ లను నివారిస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా బిర్యానీ ఆకు మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ ను ఒత్తిడిని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపునొప్పి, తలనొప్పి, జలుబు వంటి వాటికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది. బిర్యానీ ఆకులో మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు ఉంటాయి.

# డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే ప్రాణాలకే ప్రమాదమా?

పుచ్చకాయ వేసవి కాలంలో చాలా మందికి ఇష్టమైన పండు, ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది తెలుసుకోవడానికి, పుచ్చకాయ యొక్క పోషక విలువలు, గ్లైసెమిక్ సూచిక మరియు గ్లైసెమిక్ లోడ్ గురించి తెలుసుకోవడం ముఖ్యం. పుచ్చకాయలో పోషక విలువలు: పుచ్చకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది, దాదాపు 92% నీరు ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా ఉన్నాయి. దీనిలో విటమిన్ సి, ఎ, పొటాషియం, మెగ్నీషియం, లైకోపీన్ వంటి పోషకాలు ఉన్నాయి. దీనిలోని విటమిన్ ఎ రోగనిరోధక శక్తికి, చర్మ ఆరోగ్యానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్. దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడానికి , గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరం. పుచ్చకాయలో ఉండే లైకోపీన్ యాంటీఆక్సిడెంట్, ఇది గుండె జబ్బులు , కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చూస్తేనే వాంతులు ఖాయం పుచ్చకాయతో ఆరోగ్య ప్రయోజనాలు: మితంగా తిన్నప్పుడు పుచ్చకాయ డయాబెటిస్ ఉన్నవారికి కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. దీనిలో నీరు ఎక్కువగా ఉంటుంది, ఇది డయాబెటిస్ ఉన్నవారికి ముఖ్యమైనది, ఎందుకంటే వారు నిర్జలీకరణానికి గురయ్యే ప్రమాదం ఉంది. దీనిలోని విటమిన్ సి , లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి కణాలను నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలో విటమిన్ ఎ, పొటాషియం , మెగ్నీషియం వంటి విటమిన్లు , ఖనిజాలు ఉన్నాయి, ఇవి మొత్తం ఆరోగ్యానికి అవసరం. దీనిలోని ఫైబర్ తక్కువగా ఉన్నప్పటికీ, ఇది ఇప్పటికీ కొంత ఫైబర్‌ను అందిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మరియు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. । గ్లైసెమిక్ సూచిక: గ్లైసెమిక్ సూచిక (ఉఎ) అనేది ఒక ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతుందో కొలిచే సంఖ్య. అధిక ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతాయి, అయితే తక్కువ ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. గ్లైసెమిక్ లోడ్ అనేది ఆహారంలోని పరిమాణం మరియు ఉఎ రెండింటినీ పరిగణలోకి తీసుకునే సంఖ్య. ఉఒ అనేది రక్తంలో చక్కెర స్థాయిలపై ఒక ఆహారం యొక్క మొత్తం ప్రభావాన్ని మరింత ఖచ్చితంగా అంచనా వేస్తుంది. డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే: డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది వారి వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి , రక్తంలో చక్కెర స్థాయిలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ , నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. ఇతర ఆహారాలతో కలిపితింటే?: అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పుచ్చకాయను చిన్న భాగాలలో తినడం ముఖ్యం. ఒక కప్పు పుచ్చకాయలో దాదాపు 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. పుచ్చకాయను ప్రోటీన్ , ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన ఇతర ఆహారాలతో కలిపి తినడం రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. మీరు పుచ్చకాయను గింజలు, విత్తనాలు లేదా పెరుగుతో తినవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం: పుచ్చకాయ తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం ముఖ్యం, అది మీ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవడానికి. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి సందేహాలు ఉంటే, వైద్యుడు లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా సరైన సలహా ఇవ్వగలరు. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ మరియు నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు భాగం నియంత్రణను పాటించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించాలి.






# ఫ్లాప్స్‌తో హ్యాట్రిక్.. పాపం జాన్వీ ఇప్పుడేం చేస్తోంది?

జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి ఏళ్లకు ఏళ్లు పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు కమర్షియల్ బ్రేక్ దక్కించుకోలేక పోయింది. ఏడు సంవత్సరాల్లో జాన్వీ కపూర్ నటించిన చాలా సినిమాలు హిందీ ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో జాన్వీ కపూర్ పాత్రల గురించి మాట్లాడుకోవడం మనం చూశాం. కానీ ఆయా సినిమాలు కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రం మనం చూడలేక పోయాం. ఆమె కేవలం గ్లామర్ వల్ల ఆఫర్లను సొంతం చేసుకుంటుంది. నెపో కిడ్ కావడం వల్ల కూడా కొన్ని సినిమా ఆఫర్లు ఆమె తలుపు తడుతున్నాయి. ఇప్పటికే బాలీవుడ్‌లో ఆమెపై ఆసక్తి తగ్గింది. పెద్ద సినిమాల్లో ఆమెకు కనీసం ఆఫర్లు రావడం లేదు, చిన్నా చితక సినిమా ఆఫర్లు మాత్రమే ఆమె తలుపు తడుతున్నట్లుగా తెలుస్తోంది. అందుకే ఆమె ఈ మధ్య కాలంలో జాన్వీ కపూర్ హిందీ సినిమాలకు కమిట్ కాలేదని అంటున్నారు. జాన్వీ కపూర్ బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ కెరీర్ ఆరంభం నుంచి జాన్వీ కపూర్ సినిమాలు సెట్స్ పై ఉండగానే కొత్త సినిమాలను చేయడం పనిగా పెట్టుకుంది. కానీ జాన్వీ కపూర్ ఇప్పుడు మాత్రం ఒక్క సినిమాకు సైన్ చేయలేదు.



ప్రస్తుతం ఆమె చేస్తున్న తెలుగు సినిమా పెద్ది మాత్రమే సెట్స్ పై ఉంది. అది కాకుండా అల్లు అర్జున్ – అట్లీ కాంబో మూవీలోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుందని అంటున్నారు. ఆ సినిమాపై అధికారిక ప్రకటన రాలేదు. అది కాకుండా మరే సినిమా గురించి ప్రచారం లేదు, ప్రకటన లేదు. అందుకే జాన్వీ కపూర్ గురించి సోషల్ మీడియాలో ముఖ్యంగా బాలీవుడ్ ప్రేక్షకులు రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. నెట్టింట ఆమె షేర్ చేస్తున్న అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి, కానీ ఆమె సినిమాలు మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోవడం విచారకం. బాలీవుడ్‌లో జాన్వీ కపూర్ కెరీర్ నిలబడాలి అంటే ఒక సాలిడ్ సక్సెస్ అవసరం ఖచ్చితంగా ఉంది.రామ్ చరణ్ పెద్ది సినిమాలో జాన్వీ కపూర్ ఈ ఏడాది జాన్వీ కపూర్ నటించిన మూడు హిందీ సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో మొదటగా హోమ్ బౌండ్ సినిమా నిలిచింది. ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా చాలా నమ్మకంతో పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ వచ్చింది. పరమ్ సుందరి సినిమాలో జాన్వీ కపూర్ అందంతో పాటు, సినిమా ప్రమోషన్ సమయంలో విడుదల చేసిన వీడియోల కారణంగా అంచనాలు పెరిగాయి. కానీ సినిమా అంచనాలను అందుకోవడంలో పూర్తిగా విఫలం అయింది. సినిమా కోసం జాన్వీ చేసిన రెయిన్ డాన్స్ బూడిదలో పోసిన పన్నీరు అయింది. పరమ్ సుందరి ఒక పక్కా కమర్షియల్ రొమాంటిక్ మూవీ అని అంతా నమ్మకంగా ఉన్నారు. కానీ సినిమా విషయంలో అందరి అంచనాలు తారు మారు అయ్యాయి. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది ఇక ఈ ఏడాది చివరగా సన్నీ సంస్కారీ కి తులసీ కుమారి సినిమాతో వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మినిమం వసూళ్లు రాబట్టలేకపోయింది. తులసీ కుమారి పాత్రలో జాన్వీ కపూర్ చాలా అందంగా కనిపించింది. కానీ ఆమెకు సినిమా కమర్షియల్ బ్రేక్‌ను తెచ్చి పెట్టలేదు. ఈ ఏడాదిలో ఏకంగా మూడు ఫ్లాప్స్ తో హ్యాట్రిక్ పడ్డ జాన్వీ కపూర్ బాలీవుడ్ సినిమాలకు బ్రేక్ తీసుకోవాలని భావిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే కమిట్ అయిన రెండు సినిమాలను సైతం ఆమె అగ్రిమెంట్ చేసుకోకుండా క్యాన్సల్ చేసిందని తెలుస్తోంది. జాన్వీ కపూర్ సినీ కెరీర్‌ను బోనీ కపూర్ సెట్ చేసేందుకు రెడీ అవుతున్నాడని, అందుకోసం బోనీ కపూర్ స్వయంగా కథలు వింటున్నాడని అంటున్నారు. బోనీ కపూర్ నిర్మాణంలో జాన్వీ కపూర్ సినిమా ఉండే అవకాశం ఉంది. అది వచ్చే ఏడాదిలో వస్తుందా లేదా అని తెలియాల్సి ఉంది. 2026 లో జాన్వీ కపూర్ పెద్దితో కాకుండా మరే సినిమాతో రాకపోవచ్చు అని ఆమె సన్నిహితులు ఆఫ్ ది రికార్డ్ చెబుతున్నారు. ఈసారి హిందీలో వస్తే జాన్వీ కపూర్ గట్టిగా రావాలని ప్రయత్నాలు చేస్తుందట. ఆమె ప్రయత్నాలు ఎంత వరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# బిగ్ బాస్ హౌస్ నుంచి ఆమె ఎగ్జిట్.. రీజన్ ఏంటి..?



: బిగ్ బాస్ సీజన్ 9లో వైల్డ్ కార్డ్ ఎంట్రీగా వచ్చిన అయేషా హౌస్ నుంచి బయటకు వెళ్తుందన్న టాక్ బయటకు వచ్చింది. సీజన్ 9 ఫైర్ స్టోర్మ్ గా వచ్చిన ఆరుగురు వైల్డ్ కార్డ్ కంటెస్టెంట్స్ లో అయేషా చాలా ఎనర్జిటిక్ గా కనిపించింది. వచ్చీ రాగానే ఆమె హౌస్ లో మిగతా కంటెస్టెంట్స్ లా సేఫ్ ఆట ఆడకుండా పాత కంటెస్టెంట్స్ ని టార్గెట్ చేసన్తూ ఆమె ఆడుతూ వచ్చింది. రెండు వారాల ఆటలోనే అయేషా ఎలాంటిది.. ఎలా ఆడుతుంది అన్న విషయం క్లారిటీ వచ్చింది. అయేషా హౌస్ నుంచి బయటకు.. బిగ్ బాస్ సీజన్ 9లో అయేషా ఇప్పుడిప్పుడే ఆట మీద తన పట్టు సాధిస్తుందని తెలుస్తుంది. ఐతే ప్రస్తుతం హౌస్ లో దొంగల టాస్క్ నడుస్తుంది. అందులో కూడా ఆమె యాక్టివ్ గానే కనిపించింది. ఐతే లేటెస్ట్ గా అయేషా హౌస్ నుంచి బయటకు వచ్చేస్తుంది అన్న వార్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అదేంటి ఈ వారం నామినేషన్స్ లో కూడా ఆమె లేదు కదా అలాంటిది ఆమె ఎందుకు హౌస్ నుంచి ఎగ్జిట్ అవుతుంది అంటే.. ఏదో హెల్త్ ఇష్యూ వల్ల ఆమె బిగ్ బాస్ హౌస్ నుంచి బయటకు వచ్చేస్తుందని అంటున్నారు.బిగ్ బాస్ సీజన్ 9 తెలుగులోనే కాదు బిగ్ బాస్ సీజన్ 6 తమిళ్ లో అయేషా 9 వారాల పాటు హౌస్ లో ఉంది. హౌస్ లో తన ఆట, మాట తీరుతో అదరగొట్టేసింది. తెలుగు, తమిళ సీరియల్స్ తో పాపులర్ అయిన అయేషా తెలుగు బిగ్ బాస్ సీజన్ 9 లో వైల్డ్ కార్డ్ గా వచ్చి ఇంప్రెస్ చేస్తుంది. వచ్చీరాగానే తనూజ బాండింగ్ గురించి ఆమెను నామినేట్ చేస్తూ ఎటాక్ చేసింది. ఇక ఈ వారం రీతు చౌదరిని నామినేట్ చేసి తన పాయింట్స్ ని చెప్పింది. హెల్త్ ఇష్యూ వల్ల హౌస్ నుంచి బయటకు. ఐతే అయేషా బిగ్ బాస్ సీజన్ 9 నుంచి హెల్త్ ప్రాబ్లెం వల్ల బయటకు వచ్చేస్తుందని అంటున్నారు. ఐతే ఈ వార్తల్లో ఎంతవరకు నిజం ఉందో త్వరలో తెలుస్తుంది. అయేషా ఈసారి సీజన్ 9లో చివరి దాకా ఉంటానని హోస్ట్ నాగార్జున దగ్గర చెప్పి వచ్చింది. అలాంటి ఆమె హౌస్ నుంచి హెల్త్ ఇష్యూ వల్ల ఎగ్జిట్ అవ్వడం కచ్చితంగా అందరికీ షాక్ ఇస్తుందని చెప్పొచ్చు. బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 లో కంటెస్టెంట్ గా ఉన్న అయేషా ఒకవేళ హౌస్ నుంచి హెల్త్ చెకప్ కోసం బయటకు వచ్చేస్తే తిరిగి మళ్లీ హౌస్ లోకి వెళ్తుందా లేదా పూర్తిగా ఈ సీజన్ కి గుడ్ బై చెప్పేస్తుందా అన్నది కూడా తెలియాల్సి ఉంది.

# మెగాస్టార్ ని 'మై బాస్' అంటూ హీటెక్కించిన వెంకీ!

మెగాస్టార్ చిరంజీవి-విక్టరీ వెంకటేష్ ఒకే ఫ్రేమ్ లో కనిపించడానికి రెడీ అయిన సంగతి తెలిసిందే. 'మన శంకర వరప్రసాద్ గారు' అంటూ చిరంజీవి హీరోగా నటిస్తోన్న చిత్రం ఇద్దర్నీ తొలిసారి కలుపుతుంది. ఐదు దాబ్దాల ప్రయా ణంలో చిరంజీవి-వెంకటేష్ ఎన్నో సినిమాలు వేర్వేరుగా చేసారు. కానీ ఏనాడు కలిసి పని చేయలేదు. ఎవరికి వారుగా చిత్ర పరిశ్రమలో కొనసాగి తమకంటూ ఓ ఇమేజ్ ను క్రియేట్ చేసుకుని ప్రయాణాలు మందుకు సాగించారు. తాజాగా మారిన ట్రెండ్ లో సీనియర్లు సైతం మేము కూడా అంటూ కలిసి ప్రయాణం చేయడం మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో 'మన శంకర వరప్రసాద్' లో విక్టరీ కీలక భాగస్వామిగా మారారు. సినిమాలో వెంకీ ఓ కీలక పాత్ర పోషిస్తు న్నారు. ఇందులో చిరంజీవి-వెంకీ మధ్య బోలెడన్ని కాంబినేషన్ సన్నివేశాలు ఉ ండబోతున్నాయి. అనీల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం కాబట్టి చిరు-వెంకీ మధ్య కామెడీ ట్రాక్ ఏ రేంజ్లో ఉ ంటుందో చెప్పాల్సిన పనిలేదు. ఇద్దరు కామెడీ టైమింగ్ ఉన్న నటులు. ప్రత్యేకించి వెంకీ కామెడీకి ప్రత్యేకమైన ఫాలోయింగ్ ఉంది. ఆయనకు చిరు కూడా తోడవుతున్న నేపథ్యంలో ఆ కామెడీ పీక్స్ లో ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. తాజాగా వెంకీ సెట్స్ కు వెళ్తోన్న నేపథ్యంలో చిత్ర బృందం వెంకీని గ్రాండ్ గా ఆన్ సెట్స్ కు ఆహ్వానించారు. తాజాగా వెంకీ ఎంట్రీకి సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట వైరల్ అవుతుంది. అందులో చిరంజీవి 'వెల్కమ్ వెంకీ మై బ్రదర్ అంటూ ఎంతో ఆప్యాయంగా పలకరించగా ఆయన ప్రేమను చూసిన వెంకీ



ఫిదా అయ్యారు. 'చిరు సార్..మై బాస్' అంటూ అంతే ప్రేమాభిమానాన్ని వెంకీ చాటుకున్నారు. అదే వీడియోలో చిరంజీవి-వెంకీకి సంబం ధించిన పాత సినిమా సన్నివేశాలు మిక్స్ చేసారు. వాటిలో ఇద్దరి ఎలివేషన్ అభిమానుల్ని ఆకట్టుకుంటుంది. సీని యర్ హీరోలిద్దర్ని అభిమానులు ఇలా చూసుకుని మురిసిపోతున్నారు. పాత ఎలివేషన్ సీన్సే ఇలా ఉంటే? మన శంకరవరప్రసాద్ లో యాక్షన్ ఎలివేషన్ ఇంకే రేంజ్ లో ఉంటుందంటూ ఊహకే వదిలేస్తున్నారు.



# అందుకే ఆ క్యారెక్టర్ ను అలా డిజైన్ చేశా

కొన్ని సినిమాలు హిట్టైనా, వాటిలో ఉండే పాత్రలు, డైరెక్టర్ ఆ పాత్రల్ని డిజైన్ చేసిన తీరుకి ఆడియన్స్ నుంచి మిక్స్డ్ రెస్పాన్సే వస్తుంది. అయితే డైరెక్టర్ ఒక క్యారెక్టర్ ను డిజైన్ చేసేటప్పుడు ఎంతో ముందుచూపుతో ఆలోచిస్తారు. సినిమా రిలీజ్ తర్వాత ఆ క్యారెక్టర్ వల్ల సినిమాకు ఎలాంటి నష్టం జరగకూడదని అనుకునే ఏ డైరెక్టర్ అయినా క్యారెక్టర్లను రాసుకుంటారు. తాను కూడా అదే చేశానంటున్నారు డ్యూడ్ డైరెక్టర్ కీర్తీశ్వరన్. ంశ్రీబనీ ఖీవజీట – ఫ్లాప్స్‌తో హ్యాట్రిక్.. పాపం జాన్వీ ఇప్పుడేం చేస్తోంది? వరుసగా మూడు సార్లు రూ.100 కోట్ల మార్క్ గత వారం దీపావళి సందర్భంగా నాలుగు సినిమాలు రిలీజైతే అందులో డ్యూడ్ మూవీ విన్నర్ గా నిలిచింది. లవ్ టుడే, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాలతో తెలుగులో కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించిన డ్యూడ్ లో ప్రేమలు బ్యూటీ మమిత బైజు హీరోయిన్ గా నటించారు. ఈ సినిమా రూ.100 కోట్ల కలెక్షన్లను దాటింది. ఈ మూవీతో ప్రదీప్ వరుసగా మూడు సార్లు రూ.100 కోట్ల మార్క్ ను అందుకున్నట్టు అయింది. ం మమిత పాత్రను విబేధిస్తున్న ఆడియన్స్ రీసెంట్ గా ఓ సందర్భంలో డైరెక్టర్ కీర్తీశ్వరన్ మాట్లాడుతూ డ్యూడ్ మూవీలో మమిత చేసిన క్యారెక్టర్ గురించి మాట్లాడారు. మూవీలో మమిత కుంధన అనే పాత్రలో కనిపించగా, ఆ క్యారెక్టర్ ను ఆడియన్స్ విబేధిస్తున్నారనేది నిజమేనని చెప్పారు. అయితే తాను ఆ క్యారెక్టర్ ను ఎందుకలా డిజైన్ చేయాల్సి వచ్చిందో కూడా డైరెక్టర్ క్లారిటీ ఇచ్చారు. ఐడియల్ గర్ల్ గా చూపించాలనుకోలేదు డ్యూడ్ లో తాను మమిత క్యారెక్టర్ ను రాస్తున్నప్పుడు తాను ఆమెను ఒక ఆదర్శవంతమైన అమ్మాయిగా చూపించాలనుకోలేదని, అలా అని ఆమెను నెగిటివ్ యాంగిల్ లో చూపించాలని కూడా అనుకోలేదని, బయట ప్రపంచంలో మనం రెగ్యులర్ గా కలిసే అమ్మాయిల లాగానే చూపించాలనుకున్నానని, అలా కాకుండా మమితను ఓ ఐడియల్ గర్ల్ గా చూపిస్తే రియలిస్టిక్ గా అనిపించదనే కారణంతోనే, ఆ క్యారెక్టర్ ను చాలా సహజంగా ఉ ండేలా.. కొంచెం స్వీట్ గా, కేరింగ్ గా, సానుభూతితో ఉంటూనే కొంచెం డేంజరస్ గా ఉండేలా డిజైన్ చేసినట్టు చెప్పారు. సినిమాలో మిగిలిన పాత్రలు ఎలా ఉన్నా హీరో హీరోయిన్ల క్యారెక్టర్లు రియలిస్టిక్ గా ఉండటం ముఖ్యమని భావించే తాను మమిత క్యారెక్టర్ ను అలా డిజైన్ చేశానని కీర్తీశ్వరన్ చెప్పారు. ఆయన మాటలు విన్నాక అందరూ అతని ముందుచూపుని మెచ్చుకుంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమాలో శరత్ కుమార్ కీలక పాత్రలో నటించిన సంగతి తెలిసిందే.



# సాంస్కృతిక కార్యక్రమాలు




శ్రీశైలం(విజయసారథి):దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) శుక్రవారం శ్రీ నృత్యాలయ, బెంగుళూరు, కర్ణాటక వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, అర్ధనారీశ్వరస్తోత్రం, భో....శంభో, శంకరా శ్రీగిరిజ, కాళభైరవాష్టకం తదితర గీతాలకు ప్రీతిఆనంద్, హరిణి, నాగమహతి,జ్యోతి, బృంద, శ్రీవిద్యఆనంద్, తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# ఊయలసేవ

శ్రీశైలం(విజయసారథి):లోకకల్యాణం కోసం దేవస్థానం శుక్రవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించనున్నది.
ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది.
ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి..
పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు.

శ్రీశైలం(విజయసారథి):లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి శుక్రవారం ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది.
ఇందులో భాగంగా శ్రీఅంకాళమ్మవారికి అభిషేకం, విశేషఅర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేషఅభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

## రోజ్ గార్ మేళాలో ఉద్యోగ పత్రాలు పంపిణీ

**ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి**

**విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్.**

విశాఖపట్నం(విజయసారథి):ప్రభుత్వ ఉద్యోగం పొందిన వారు సర్వీస్ కాలంలో అంకితభావంతో పనిచేయాలని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు శ్రీ భరత్ అన్నారు. శుక్రవారం ఉదయం సిరిపురం లో గల బాలల థియేటర్ లో తపాల శాఖ ఆధ్వర్యంలో రోజ్గార్ మేళా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీ భరత్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా రోజ్గార్ మేళాలో 50 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం విశేషమన్నారు. వేలమందికి ఉద్యోగం నియామక పత్రాలు కల్పించినందుకు ప్రధానమంత్రి మోడీకి ధన్యవాదాలు తెలిపారు. విశాఖపట్నంలో పోస్టల్ విశాఖపట్నంలో పోస్టల్, కస్టమ్స్, రైల్వే, నేవీ లలో సుమారు 100 మందికి ఉద్యోగం నియమాక పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన నాయుడు మేళా ఉద్దేశించి ఢిల్లీ నుంచి సందేశం......




యువత సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం యొక్క చంచలమైన నిబద్ధత రోజ్ గార్ మేళ ఒక ప్రకాశవంతమైన నిదర్శనం అన్నారు. ఇప్పటికే 10 లక్షల మందికి పైగా యువత ప్రభుత్వ ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందారు. ఈరోజు 50 వేల మందికి పైగా పొందబోతున్నారు. యువతకు సాధికారత కల్పించడానికి, ప్రతిభను వెలికి తీయడానికి, టీమిండియా బలోపేతం చేయడానికి రోజ్గార్ మేళాలు ప్రతిబింబించాయన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత బలంగా సాధికారత కల్పించలేదు. భారతదేశ యువతను సమర్థవంతంగా వినియోగిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి డబల్ ఇంజన్ నాయకత్వం భద్రతతో కూడిన భవిష్యత్తును కల్పిస్తున్నారు. కర్మయోగి భారత ఉద్యమంలో భాగమే. వికసిత్ భారత్ 2047 కలిసి నిర్మిద్దాం. ఈ కార్యక్రమంలో ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, మేయర్ పీలా శ్రీనివాసరావు, విశాఖ పోస్ట్ మాస్టర్ జనరల్ వీ ఎస్ రవిశంకర్ , తపాలశాఖ సీనియర్ సూపరింటెండెంట్ గజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను విమర్శించే స్థాయి గాదరి కిషోర్ కు లేదు

**క్షమాపణలు చెప్పకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయి**

**పెగడపల్లి ఏఎంసీ ఛైర్మన్ బుర్ర రాములు గౌడ్**

**పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ శవయాత్ర**

**గాధరి కిషోర్ దిష్టిబొమ్మను దహనం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు**

పెగడపల్లి (ధర్మపురి): తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను విమర్శించే స్థాయి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కు లేదని పెగడపల్లి ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, మండల ఎస్సీ సెల్ నాయకులు విమర్శించారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ఎస్సీ సెల్ నాయకులు నిరసన వ్యక్తం చేసి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ పై బుధవారం బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ చేసిన వాఖ్యలను నిరసిస్తూ ఎస్సీ సెల్ నాయకులతో కలిసి మండల కాంగ్రెస్ నాయకులు శవయాత్ర నిర్వహించి, దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమం జరుగుతున్న సమయంలో ఆంధ్ర నాయకుల సంకలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ ప్రస్తుత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేరాడని అనుచిత వ్యాఖ్యలు చేస్తూ విమర్శించడాన్ని నిరసిస్తూ మండల కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు ఖండించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ... ఆంధ్ర నాయకులకు కాంట్రాక్టులు ఇచ్చి కమిషన్ల కోసం సంక నాకింది మీ నాయకుడు కేసీఆర్ కాదా అంటూ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ అనంతరం దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని చేయకుండా మోసం చేసినప్పుడు, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేసినప్పుడు, ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని మోసం చేసినప్పుడు, దళిత బంధు పేరిట దగా చేసినప్పుడు, మీ ఆత్మ గౌరవం ఏమైందని అంటూ గాదరి కిషోర్ చేసిన వాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు, ఎస్సీ సెల్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు దిష్టి బొమ్మతో శవయాత్ర చేపట్టి, దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఏఎంసి గొల్లపల్లి మాజీ చైర్మన్ ఓరుగల శ్రీనివాస్, నంచర్ల పిఏసిఎస్ మాజీ చైర్మన్ అమిరిశెట్టి లక్ష్మి నారాయణ, మాజీ ఎంపిటిసి కడారి సుప్రియ-తిరుపతి, నంచర్ల మాజీ సర్పంచ్ గోలి మహేందర్ రెడ్డి, ఎస్సి సెల్ అధ్యక్షులు తడగొండ తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు చెట్ల కిషన్, శ్రీరాం అంజయ్య, మాజీ సర్పంచ్ రవినాయక్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తడగొండ రాజు, బొడ్డు రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు దీకొండ మహేందర్, నాంపెల్లి దుర్గాప్రసాద్, బొమ్మేన దయాకర్, బాలే అంజయ్య, మొదుంపెల్లి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలి

**పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**

కరీంనగర్,డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో కళాశాల, పాఠశాల విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో హాజరై కలెక్టరేట్ నుండి తెలంగాణ చౌక్ మీదుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రంగోలి, వాల్ పెయింటింగ్, స్లోగన్ రైటింగ్, డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని, ఇందులో భాగంగా జిల్లాలో వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. యువత, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున ఈ అవగాహన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని తెలిపారు. వివిధ రకాల ఒత్తిళ్ల కారణంగా అనేకమంది డ్రగ్స్ కు బానిసలవుతున్నారని అన్నారు. మత్తు పదార్థం మానసికంగా, శారీరకంగా తీవ్ర నష్టం చేస్తుందని తెలిపారు. సమస్యను పరిష్కరించుకునేందుకు, ఒత్తిళ్లను అధిగమించేందుకు అనేక మార్గాలు ఉన్నాయని అన్నారు. స్నేహితులతో మాట్లాడడం, పుస్తకాలు చదవడం సామాజిక సేవ వంటి వాటితో మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని తెలిపారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లాలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విధులు నిర్వహిస్తోందని తెలిపారు. ప్రజా రక్షణ కోసం పోలీసు వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. డ్రగ్ సంబంధిత సమాచారం నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజం కోసం స్వచ్ఛంద సంస్థలు, అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. కరీంనగర్ జిల్లాలో ఉన్నతాధికారులు మత్తు పదార్థాల అనర్థాల గురించి విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని అన్నారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం యువత, విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వారి భవిష్యత్తును అంధాకారంలోకి నెట్టుతుందని అన్నారు. విద్యార్థులు, యువత ఒత్తిడిని అధిగమించేందుకు స్నేహితులు, తల్లిదండ్రులతో మాట్లాడటం, పుస్తకాలు చదవడం క్రీడలు, ఆటలు ఆడడం వంటివి అలవర్చుకోవాలని అన్నారు. మత్తు పదార్థాల నివారణకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు మత్తు పదార్థాల నివారణ పై చేసిన నృత్య రూపకం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీమ్ రావ్, డి ఐ ఓ బి గంగాధర్, సిడిపిఓ సబిత, ఎన్ఎంబీఏ కమిటీ సభ్యులు పెండ్యాల కేశవరెడ్డి పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని తాండూరులో ర్యాలీ

తాండూర్, అక్టోబర్ 24 : ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తాండూరు మండల ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీనిర్వహిం చారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమానులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పెరిగిన



డీజిల్, డ్రైవర్ వేతనాలను చెల్లిస్తూ ఫైనాన్సు కిస్తీలు కడుతూ తాండూర్ మండలంలో ఇసుక రవాణా చేస్తు జీవిస్తున్నామని తెలిపారు. నెలలో కేవలం 8 నుంచి 10 ట్రిప్పులు కొడుతూ చాలిచాలని ఆదాయంతో ట్రాక్టర్లను నడిపిస్తున్నామన్నారు. ఇటీవల తెలంగాణా ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లకు తాము నెన్నెల మండలం ఖర్జి వాగు నుంచి తాండూర్ మండలానికి ఇసుక రవాణా చేసున్నామని వివరించారు. తాండూర్ మండలానికి చెందిన కొందరు నాయకులు తమ స్వార్థం కోసం ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రెబ్బెన మండలానికి చెందిన ఇసుకను తెప్పిస్తు కిరాయి , వేతనం తక్కువగా ఇస్తున్నారని ఆరోపించారు. దీంతో ట్రాక్టర్ యజమానులకు జీవోనోపాధి లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లకు సరఫరా చేసున్న కిరాయిని తాండూర్ మండల ప్రజల కోసము మరికొంత తగ్గించడానికి సిద్దంగా ఉన్నామని పేర్కొన్నారు. తాండూరు మండలానికి ఇసుకను తీసుకురావడానికి తమకు అనుమతి ఇవ్వాలని కోరారు. రెబ్బెన మండలానికి చెందిన ట్రాక్టర్లను తాండూర్ మండలములోకి రాకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మండలం ట్రాక్టర్ యజమానులు భాస్కర్ గౌడ్, మామిడాల రాజేశం, పేరా శంకర్, పూదరి అనిల్ కుమార్, ఇడిదినేని లక్ష్మణ్, ముదం అనిల్, సప్ప రాకేష్, చీర్ల అరుణ్, బోయిన కిరణ్, మద్దిబోయిన రంజిత్ కుమార్, మండల ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# బస్సు ప్రమాదంలో బైకర్ శివశంకర్ మృతి

**ఆస్పత్రి వద్ద కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు**




కర్నూలు,అక్టోబర్24: కర్నూలు జిల్లా శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘోర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో మొత్తం 19 మంది ప్రయాణికులు, ఒక బైకర్ మృతిచెందారు. ఈ ప్రమాదంలో మొత్తం 11 మందికి గాయాలయ్యాయి. క్షతగ్రాతులని కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో బైక్ నడిపిన వ్యక్తి పేరు శివశంకర్‌గా తెలుస్తోంది. శివశంకర్ కర్నూలు పట్టణంలోని ప్రజానగర్‌కి చెందిన వ్యక్తి. శివశంకర్ మృతిచెందాడని సమాచారం అందిన వెంటనే ఆయన కుటుంబసభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలివచ్చారు. ఈ సందర్భంగా శివశంకర్ కుటుంబ సభ్యులు ఆస్పత్రి వద్ద కన్నీటి పర్యంతం అయ్యారు. శివశంకర్ గ్రానైట్ పనికి వెళ్తాడని, గురువారం రాత్రి ఇంటికి వచ్చాడని తల్లి చెబుతూ కన్నీరు మున్నీరుగా విలపించింది. శుక్రవారం తెల్లవారుజామున పనికోసం వెళ్లాడని తెలిపింది. తన పని అయిపోయిన తర్వాత ఇంటికి వస్తానని శివశంకర్ చెప్పాడని అతని తల్లి ఆవేదన వ్యక్తం చేసింది. గ్రానైట్ పనులతో పాటు పెయింటింగ్ పనులకి కూడా రోజూవారీ కూలిగా వెళ్తాడని శివశంకర్ సోదరుడు చెప్పాడు. శివశంకర్ ఎక్కువగా గ్రానైట్ పనులకి పల్సర్ బైక్ పైనే వస్తుండేవాడని గ్రానైట్ యజమాని తెలిపారు. ఆ బైక్‌నే శివశంకర్ వినియోగిస్తుంటాడని గ్రానైట్ యజమాని పేర్కొన్నారు.

## ఆపద్బాంధవుడు నవీన్

**ఆరుగుని కాపడిన యువకుడు**

**కారులో ఆరుగుని హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు**

కర్నూలు,అక్టోబర్24: జిల్లాలో ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి దగ్ధం కావడం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపింది. ఈ సమయంలో ఓ యువకుడు సమయస్ఫూర్తి ప్రదర్శించి ఆరుగరిని కాపాడాడు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయలుదేరిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును బైక్ ఢీకొనడంతో చెలరేగిన మంటలు పలువురి ప్రాణాలను బలి తీసుకున్నాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 39మంది ప్రయాణికులు ఉన్నారు. మంటల్లో చిక్కుకుని 19మంది సజీవ దహనం కాగా.. మిగతా ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. అద్దాలు పగలగొట్టి బస్సు నుంచి బయటపడిన కొందరు ప్రాణాలను దక్కించుకున్నారు. ప్రయాణికుల్లో కొందరిని నవీన్ అనే వ్యక్తి తన కారులో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. క్షతగాత్రుల పాలిట ఆపద్బాంధవుడిలా నిలిచారు. ఆ సమయంలో ఏం జరిగిందనే విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. హిందూపూర్ నుంచి నంద్యాలకు తాను వెళుతుండగా ఘటనా స్థలంలో బస్సు మంటల్లో దగ్ధమవుతూ కనిపించిందని నవీన్ చెప్పారు. బస్సులో నుంచి బయటపడ్డ ఆరుగురిని తన కారులో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు తెలిపారు. బస్సు చుట్టూరా మంటలు వ్యాపించాయని, వాహనాన్ని సమీపించే అవకాశమే లేకుండా పోయిందని వాపోయారు. రమేశ్ అనే ఓ ప్యాసెంజర్ బస్సు అద్దం పగలగొట్టుకుని బయటకు వచ్చినట్టు అతడు తెలిపారు. అది మనిషి పట్టేంత వెడల్పు కూడా లేకపోవడంతో కొందరికి గాజు గుచ్చుకుని గాయాలయ్యాయని వెల్లడించారు. ఆరుగురు క్షేమంగానే ఉన్నారని చెప్పారు. ఇక పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమా రెడ్డి.. బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి పోలీసులు సమాచారం అందించారు. బస్సును బైక్ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

## సీఎం రేవంత్.. దమ్ముంటే పోలీసులు లేకుండా అశోక్‌నగర్ రా.. హరీశ్‌రావు సవాల్

హైదరాబాద్ : సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే పోలీసులు లేకుండా ఒక్కసారి అశోక్‌నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి రావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సవాల్ విసిరారు. బట్టలూడదీసి ఊడగొడుతారు అని హరీశ్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ నిరుద్యోగ బాకీ కార్డు ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇచ్చిన మాట నిలుపుకో అని బాకీ కార్డులు రేవంత్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాయి. ఎన్నికల ముందు వేడుకున్నడు, వాడుకున్నడు. అధికారంలోకి వచ్చాక వదిలేసారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో అశోక్ నగర్, సరూర్ నగర్ స్టేడియంలో మీటింగులు పెట్టించారు. ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని మాయ మాటలు చెప్పారు. మోసం చేసారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదు గానీ, రెండు నెలల ముందే మద్యం నోటిఫికేషన్లు ఇచ్చిండు. జాబ్ క్యాలెండర్ అని జాబ్ లెస్ క్యాలెండర్ విడుదల చేసారు. జాబ్ క్యాలెండర్‌లో చెప్పినట్లు ఒక్క నోటిఫికేషన్ అయినా ఇచ్చారా రేవంత్ రెడ్డి. 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ బోగస్. రాజీవ్ యువ వికాసం వికసించకముందే వాడిపోయింది. జూన్ 2 నాడు 5 లక్షల మంది నిరుద్యోగులకు యువ వికాసం కింద సాయం చేస్తం అన్నడు. మాటలు బోగస్ హామీలు బోగస్ అయ్యాయని హరీశ్‌రావు మండిపడ్డారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిండు. రేవంత్ రెడ్డి కళ్లు తెరిపించేందుకు మీ చేతిలో అవకాశం ఉంది. కొంతమంది నిరుద్యోగులు కూడా నామినేషన్లు వేసారు. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా జూబ్లీహిల్స్‌లో ఓడించాలె. ఆనాడు కాంగ్రెస్‌ను గెలిపించేందుకు బస్సు యాత్ర చేసారు. కాంగ్రెస్‌కు సురుకు పుట్టాలంటే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు నిరుద్యోగులు దండు కట్టాలె. నిరుద్యోగ యువకులే కాంగ్రెస్‌ను ఓడించారనే విషయం రాహుల్ గాంధీకి అర్థం కావాలె. తనతప్పు తాను తెలుసుకునేందుకు మనం కాంగ్రెస్‌ను ఓడించాలె అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

## కర్నూలు జిల్లా ఉలిందకొండ వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనపైగ్ర్భాంతి వ్యక్తం చేసిన లక్ష్మీ నరసింహ యాదవ్

- కావేరి ట్రావెల్స్ బస్సు దుర్ఘటన లో ప్రయాణికుల సజీవ దహనం చోటు చేసుకోవడం అత్యంత దురదృష్టకరం

మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసిన కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ ఏఐసిసి సభ్యులు డిసిసి అధ్యక్షులు కర్నూలు జిల్లా ఇన్చార్జి లక్ష్మీ నరసింహా యాదవ్



కర్నూలు(విజయసారథి):ప్రమాదం నుండి బయటపడిన ప్రయాణికులకు అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని కర్నూలు అధికారయ యంత్రాంగాన్ని కోరిన లక్ష్మీ నరసింహ యాదవ్.బస్సు ఘటనా స్థలానికి వచ్చినటువంటి రవాణా శాఖ మంత్రి మల్లంపల్లి రాంప్రసాద్ రెడ్డికి కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు,ఏఐసిసి సభ్యులు కర్నూలు జిల్లా ఇన్చార్జి లక్ష్మీ నరసింహ యాదవ్ మంత్రికి చనిపోయిన వారికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వాలని చికిత్స పొందుతున్న వారికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలని మంత్రి గారిని లక్ష్మీ నరసింహ యాదవ్ కోరారు.

## రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

వర్షాల కారణంగా మత్స్యకారులు రాబోయే మూడు రోజులపాటు సముద్రంలోకి వెళ్ళరాదు

ప్రజలు ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు గమనించినా తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్: 0877-2236007 ను సంప్రదించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి(విజయసారథి):రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ తాజా వాతావరణ నివేదిక ప్రకారం, బంగాళాఖాతంలోని ఆగ్నేయ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 24 గంటల్లో మరింత బలపడి స్పష్టమైన అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, దీని ప్రభావంతో రానున్న ఐదు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా దక్షిణ తీర ఆంధ్రప్రదేశ్ మరియు రాయలసీమ జిల్లాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వర్షాల ప్రభావం తిరుపతి, నెల్లూరు, ప్రకాశం, వైఎస్సార్ కడప, నంద్యాల, కర్నూలు, గుంటూరు, బాపట్ల, కొణసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వర్షాల సమయంలో నీట మునిగిన ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు మరియు చెరువులు, జలాశయాల వద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. రానున్న అక్టోబర్ 27 నుండి 29 వరకు కొన్నిచోట్ల భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలు అత్యవసరమైనపుడు తప్ప బయటకు వెళ్లవద్దని, వర్షాల సమయంలో పిల్లలను నీటి ప్రవాహాల దగ్గర ఆడనివ్వరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే సముద్ర తీర ప్రాంతాల్లో గాలి వేగం గంటకు 35?45 కిలోమీటర్ల వరకు, గాలివానల సమయంలో 55 కిలోమీటర్ల వరకు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కారణంగా మత్స్యకారులు రాబోయే మూడు రోజులపాటు సముద్రంలోకి వెళ్లవద్దని సూచించారు. వర్షాల ప్రభావంతో రోడ్లు, విద్యుత్, తాగునీటి సరఫరా మరియు రవాణా వ్యవస్థల్లో అంతరాయాలు కలగవచ్చని, అందుకుగాను అన్ని శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని, 24/7 అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రజలు ఎలాంటి ప్రమాద పరిస్థితులు గమనించినా తిరుపతి కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్: 0877-2236007 ను సంప్రదించవచ్చని తెలిపారు. జిల్లా ప్రజలందరూ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తమ ప్రాంత అధికారులను సంప్రదించాలనీ, అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలు మానుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విపత్తు సమయంలో తగిన విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి గంటకు నివేదికలు సమర్పించాలని, అప్రమత్తత చర్యలలో ఎటువంటి ఆలస్యం లేకుండా ప్రజల రక్షణ, ఆహారం, నీరు మరియు ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని, ఈ నియమాలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దీనితో పాటు రానున్న ఐదు రోజుల పాటు వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నందున, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



# బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు.

కర్నూలు(విజయసారథి):బస్సు ప్రమాదంలో మరణించిన,గాయపడిన వారి కుటుంబాలను, ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసిసి సభ్యులు ఎం సుధాకర్ బాబు డిమాండ్ చేశారు. కర్నూలు సమీపంలోని చిన్నటేకూరు వద్ద శుక్రవారం తెల్లవారుజామున జరిగిన బస్సు ప్రమాదంలో మరణించిన, గాయపడిన క్షతగాత్రులను



జిల్లా కాంగ్రెస్ నాయకుల బృందంతో బయలుదేరి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నందు పరామర్శించి ఒక్కొక్కరికి 50 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, వారి కుటుంబాలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తుందని వోల్వ హై స్పీడ్ బస్సులలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టి ఆ బస్సులలో గల లోపాలు ఉంటే వారి పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు క్షేమంగా ప్రయాణిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాగే కర్నూలు కలెక్టర్ వెంటనే స్పందించి గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందిచాలని కోరుకుంటున్నామనీ, ఆసుపత్రి సూపరింటెండెంట్ తో మాట్లాడటం జరిగిందని వారు మెరుగైన వైద్యం అందిస్తున్నామని చెప్పారని అవసరమైతే వారికి మెరుగైన వైద్యం కోసం ప్రవేటు హాస్పిటల్ కి అయినా తరలించి వారికి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. పరామర్శించిన వారు ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి భాష, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్ మొదలగు వారు పాల్గొన్నారు

# యువతీ యువకులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు కావాలి

నరసన్నపేట రూరల్(విజయసారధి):ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య చిన్న సూక్ష్మ పరిశ్రమ శాఖ, వరల్డ్ బ్యాంకు సహకారంతో ర్యాంపు ప్రోగ్రాం జలుమూరు మండలంలో చల్లవానిపేట గ్రామ జంక్షన్లో వంశధార డిగ్రీ కళాశాలలో ఈరోజు ముఖ్యఅతిథిగా ట్రెడ్స్ ఐటి ప్రతినిధి ప్రాజెక్ట్ ఇన్చార్జ్ జి అరుణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శాంతారావు మాట్లాడుతూ ఎం ఎస్ ఎం ఈ( ర్యాంప్ ప్రోగ్రామ్ ) ద్వారా ఉచితముగా యువతీ యువకులు పరిశ్రమలను వ్యాపారములను విజయవంతంగా నిర్వహించడానికి తగినటువంటి నైపుణ్యతను ఇవ్వడానికి ప్రభుత్వము ట్రెడ్స్ ఐటి ద్వారా మనకు కల్పించిన



అవకాశాన్ని ప్రతి ఒక్క స్టూడెంట్స్ సద్వినియోగపరుచుకోవాలని కోరారు ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ యువత డిగ్రీలో పంటభద్రులై ఉద్యోగ అవకాశాలు కొరకు ఎదురు చూడటమే కాకుండా సమయమును వయస్సును దుర్వినియోగపర్చుకోకుండా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు వారి అనుభవంతో రాష్ట్రంలో ప్రతి గ్రామములో కూడా ప్రతి ఇంటిలో కూడా పరిశ్రమలను స్థాపనలో మన స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ స్థాయిలో తీసుకొని వెళ్లి ఆర్థిక స్వాలంబన సాధికారత దిశగా అనేకులకు ఉపాధి అవకాశాలు కల్పించుటయే వారి లక్ష్యంగా పెట్టుకొని ఈ గొప్ప సదవకాశాన్ని మీకు కల్పిస్తున్నారని తెలియజేశారు ఈరోజు ఆర్థికపరమైనటువంటి అనేకమైన సమస్యలతో కుటుంబాలు చిన్నాభినమవుతున్నాయని చదువుకొని కూడా సరియైనటువంటి ఉద్యోగాల కొరకు ఎదురుచూస్తూ సమయాన్ని దుర్వినియోగపరుచుకుంటున్నారని మానసికమైనటువంటి సమస్యలకు ఒత్తిళ్లకు గురి అవుతున్నారని యువత ఈ శిక్షణా సద్వినియోగపరచుకొనుట ద్వారా ప్రతి కుటుంబము ఆర్థికంగా నిలదొక్కుకొనే విధంగా ఉండాలని ప్రోత్సహించారు ఈ కార్యక్రమాన్ని మీ కాలేజీకి కావాలని డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మధు ఎంతో కృషి చేశారని తెలియజేశారు ట్రైనరు రామ శేఖర్ మాట్లాడారు ఏలియో ట్రెడ్జిట్ ప్రతినిధి విద్యార్థులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాలపై సమీక్ష



తిరుపతి(విజయసారథి):శుక్రవారం తిరుపతి రవాణా శాఖ అధికారి కార్యాలయంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులపై 565 కేసులు నమోదు చేసి రూపాయలు 42, 95,331 అపరాధ రుసుము మరియు పన్నుల రూపంలో వసూలు చేయడం జరిగింది .పన్ను చెల్లించని వాహనాలపై పర్మిట్ లేకుండా , సరుకు రవాణా చేస్తున్న వాహనాలపై ఎక్కువ కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు. అధికారుల్ని సందర్భంగా నిర్దేశిస్తూ వాహన తనిఖీల్లో భాగంగా మరింత జాగ్రత్తగా అగ్నిమాపక నియంత్రణ పరికరము మరియు అత్యవసర ద్వారము మోటార్ వాహనాల నియమ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ నిర్వహించాలని చెప్పారు. ప్రయాణికులు వేగంగా వాహనం నడుస్తున్న డ్రైవర్ల పట్ల మరియు మద్యం సేవించి వాహనం నడుపుతున్న డ్రైవర్ల వ్యవహార శైలిపై అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వారిపై తక్షణమే రవాణా శాఖ అధికారులకు మరియు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సమావేశంలో జిల్లా మోటార్ వాహన తనిఖీ అధికారులు వనం వెంకట సుబ్రహ్మణ్యం, దామోదర్ నాయుడు, మోహన్ కుమార్ ఆంజనేయ ప్రసాద్ , వెంకటరమణ నాయక్ మరియు స్వర్ణలత పాల్గొన్నారు.

# ప్రపంచ పోలియో దినోత్సవం - 2025

అనంతపురం(విజయసారథి):ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న జరుపుకునే ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ప్రజలందరికీ తమ శుభాకాంక్షలను తెలియజేస్తూ, మన జిల్లా మరియు దేశం పోలియో రహితంగా కొనసాగేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా పాల్గొనాలని కోరుతోంది.భారతదేశం 2014 సంవత్సరంలో పోలియో రహిత దేశంగా ప్రకటించబడింది. ఇది ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు మరియు ప్రజల సహకారంతో సాధ్యమైంది. అయినప్పటికీ, ప్రపంచంలోని కొన్ని దేశాలలో ఇంకా పోలియో వ్యాధి ఉన్నందున జాగ్రత్త మరియు పూర్తి టీకా రక్షణ అవసరం.ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల ప్రతి చిన్నారికి ప్రతి జాతీయ మరియు ఉపజాతీయ పల్స్ పోలియో కార్యక్రమం సమయంలో తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి. ఇప్పటికే టీకాలు వేసుకున్న పిల్లలకు కూడా ఈ చుక్కలు అదనపు రక్షణను అందిస్తాయి.ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘాలు మరియు స్వచ్ఛంద సంస్థలు అందరూ కలిసి పల్స్ పోలియో కార్యక్రమం మరియు రోటిన్ ఇమ్యూనైజేషన్ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తమ పరిధిలోని ప్రతి చిన్నారి టీకా రక్షణ పొందేలా కృషి చేయాలి.మన అందరి కృషితోనే “పోలియో రహిత అనంతపురం ? పోలియో రహిత భారతదేశం” సాధ్యం అవుతుంది.

# ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



విశాఖపట్టణం(విజయసారథి):గ్రామీణ మండలం చినగదిలిలో ఉన్న ఈవీఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తనిఖీ చేశారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా శుక్రవారం ఉదయం గోదాములను సందర్శించిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అక్కడ అధికారులకు, భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. పర్యటనలో భాగంగా విజిటింగ్ రిజిస్టర్లో సంతకం చేశారు. స్థానిక రెవెన్యూ, ఎలక్షన్ సెల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి

జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్



.నంద్యాల(విజయసారథి):స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ.... జిల్లాలో స్వచ్ఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఒక పోలింగ్ స్టేషన్లో 12 వందల ఓటర్లు కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ బూతు నందు మరొక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల నుంచి అందిన 6, 7, 8 ఫామ్స్ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని ఎన్నికల విభాగం అధికారులకు తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మకర్తల మండలి సమావేశం

శ్రీశైలం(విజయసారథి):ధర్మకర్తల మండలి సమావేశం శుక్రవారం నిర్వహించబడింది. ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్నాయుడుగారి అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు,ఎ.వి.రమణ, బి. రవణమ్మ, జి. లక్ష్మీశ్వరి, కె.కాంతివర్ధిని,శంకరశెట్టిపిచ్చయ్య, శ్రీజె.రేఖాగౌడ్, ఎ.అనిల్కుమార్, డి. వెంకటేశ్వర్లు,బి. వెంకటసుబ్బారావు,సిహెచ్ కాశీనాథ్,యం.మురళీధర్, సుబ్బలక్ష్మి,పి.యు. శివమ్మ, జి. శ్రీదేవి,ప్రత్యేక ఆహ్వానితులు కె.నాగమల్లేశ్వరరావు, వి. కోటారెడ్డి, బి.చంద్రమౌళీశ్వరరెడ్డి,కె. సుధాకరరెడ్డి,వి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ గౌరవ భారత ప్రధాన మంత్రివర్యుల క్షేత్ర పర్యటన, అన్నప్రసాదవితరణ, ఆలయ ఆదాయవ్యయాలను వివరించారు. అలాగే దేవస్థానం భక్తులకు ఏర్పాటు చేస్తున్న దర్శన,వసతి సదుపాయాలు, మాస్టర్ ప్లాన్ అభివృద్ధి పనులు తదితర అంశాలను వివరించారు. అనంతరం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్నాయుడు మాట్లాడుతూ కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. అలాగే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు, పార్కింగ్ ప్రదేశాలు తదితర అంశాలపై చర్చించారు. సామాన్య భక్తులకు మెరుగైన దర్శన వసతి సదుపాయాలను అందించడంలో సహాయ సహకారాలను అందించాలన్నారు. నూతనంగా ప్రవేశపెట్టబడిన , అక్టోబరు 31వ తేదీన జరిగే కృష్ణమ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయాలన్నారు. ఈ కార్యక్రమములో పలు విభాగాధిపతులు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com